నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 18, అక్టోబర్ 2023 | 16 పేజీలు



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



16లో...

## కమలం నేతల్లో కలవరం

### పార్టీల్లోకి వలసలు





- అభ్యర్థుల ప్రకటనలో కొనసాగుతున్న జాప్యం
- ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్
- వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణలు

ప్రభాతవార్త సూర్యాపేట

వివరాలు 2 లో..

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల కోడ్ కూసి తొమ్మిది రోజులైన అభ్యర్థుల ఖరారులో బిజెపి అధిష్టానం జాప్యం చేస్తుండడంతో కమలం నేతల్లో, ఆశావాహులు, కలవరపడుతున్నారు. బిఆర్ఎస్ ముందుగా అభ్యర్థులను ప్రకటించి ఈ నెల 15న బిఫామ్స్ కూడా అందచేయడంతో ప్రచార జోరు పెంచారు. కాంగ్రెస్ పార్టీ 55 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించగా వారు కూడా ఎన్నికల ప్రచారంలోకి దిగారు. రెండుపార్టీల అభ్యర్థుల ప్రచారం ఊపందుకోవడంతో పరిస్థితులను గమనిస్తున్న కమలం నేతల్లో కలవరం మొదలైంది. ప్రచారంలో వెనుకబడి పోతామోనని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో బిజెపి వరుస సభలను నిర్వహిస్తూ అగ్రనాయకులు బిజీ అయ్యారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు





- జిల్లాలో ప్రారంభం చేయనున్న 296 కేంద్రాలు
- 4.15 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

ప్రభాతవార్త సూర్యాపేట

వానాకాలం ధాన్యం కొనుగోలు చేసుకునేందుకు గాను అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ధాన్యం చేతికొచ్చిన తరువాత హడావుడిగా కేంద్రాలు ప్రారంభించడం కంటే ముందుగానే ఏర్పాటు చేస్తే రైతులకు ఇబ్బందులు తలెత్తవనే ఉద్దేశంతో సూర్యాపేట జిల్లాలో 296 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. వానాకాలం ధాన్యం సేకరణకు కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.

2లో...

## సాగర్ ఎడమకాల్వ మేజర్లకు నీళ్లు బందు

తూములను మూసివేసిన ఎన్ఎస్‌పి అధికారులు



16

## ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి



16

ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

కలెక్టర్ హనుమంతు కొండిబా

# కమలం నేతల్లో కలవరం

మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో బిజెపి నాయకులు సభల విజయవంతంపై దృష్టి సారించారు. సభల నిర్వహణతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఈ నెల 16న జరగాల్సిన కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంను వాయిదా పడింది. దీంతో ఒకవైపు ఆశావాహుల్లో ఆందోళన ఉత్కంఠ నెలకొంది. కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై అభ్యర్థులను ఖరారు చేయాలంటే మరో నాలుగైదు రోజుల సమయం పట్టవచ్చు. ఇప్పటికే కొద్ది రోజులుగా ఆశావాహులు టికెట్లకై ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. జాప్యం జరుగుతుండడంతో పాలుపోని పరిస్థితి నెలకొంది. బిజెపి అధిష్టానం ముందు చూపులో భాగంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి టికెట్లు ఆశించి భంగపడ్డ వారిని పార్టీలోకి ఆహ్వానించి సమర్థులకు టికెట్లుఇ చ్చే ఆలోచనలో ఉండి అభ్యర్థుల ఖరారులో జాప్యం చేస్తుందనే వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే మొదటి నుంచి పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న వారికి నష్టం జరిగే ప్రమాదం ఉండడంతో పాటు పక్క పార్టీలోకి తొంగిచూసే అవకాశాలు కూడా ఉన్నాయి. బిజెపి కూడా గెలుపుగుర్రాలను ఎన్నికల్లో నిలబెట్టి అధికారం చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పక్కా వ్యూహంతోనే అభ్యర్థుల ఖరారులో ఆలస్యం చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ 55 మంది అభ్యర్థులను ఖరారు చేసిన అనంతరం బిజెపిలోని ఆశావాహుల్లో మరింత ఆందోళన మొదలైంది. ఇదిలా ఉండగా వామపక్షాల, కాంగ్రెస్ పొత్తు ఒకె అయినప్పటికి సీట్ల కేటాయింపు విషయంలో స్పష్టత రాలేదు. వామపక్షనాయకులు కోరిన సీట్లు కేటాయించాలంటే మరో రెండుమూడు రోజుల సమయం పట్టనుంది. తెలంగాణ జనసమితితో కూడా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునే విషయమై చర్చిస్తుంది. నేటికి కొలిక్కి రాలేదు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం ప్రచార హోరు పెంచారు. రోజురోజుకు పొలిటికల్ హీట్‌పెరుగుతుంది. బిఆర్ఎస్ అభ్యర్థులు సిఎం కెసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెల్తున్నారు. ప్రజలు వేటిని ఆదరిస్తారో ఎన్నికల ఫలితాలు అనంతరం తెలియనుంది. కాగా బిఆర్ఎస్ అభ్యర్థులు బిఫామ్స్ తీసుకున్నప్పటి నుంచి కాంగ్రెస్ 55 మంది అభ్యర్థులను ప్రకటించిన తరువాత రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కోదాడలో ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ అసమ్మతివాదులు కొద్ది రోజులుగా అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. లిఖితపూర్వకంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విన్నవించినప్పటికీ అభ్యర్థిని మార్చకుండా బిఫామ్ అందచేయడంతో అసమ్మతివాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. కొంతసేపు వారు రాజకీయాలపై చర్చలు చేశారు. బిఆర్ఎస్ అసమ్మతివాదులు మాత్రం కాంగ్రెస్‌లో చేరే విషయమై స్పష్టత ఇవ్వలేదు. ఒకటి రెండు రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరవచ్చనే ఊహాగానాలు జోరుగా ప్రచారమవుతున్నాయి. నల్లగొండ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మరో ఆరుగురు కౌన్సిలర్లు కోమటిరెడ్డి వెంకట్‌రెడి సమక్షంలో మంగళవారం చేరారు. అదే విధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండలలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్దమైంది. నోముల భగత్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ అసమ్మతివాదులు కాంగ్రెస్‌లో చేరేందుకు చర్చలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో రోజురోజుకు పార్టీల్లోకి వలసలు కొనసాగుతూ రాజకీయ సమీకరణలు వేఉ మారుతున్నాయి. నామినేషన్లు ప్రారంభమయ్యేనాటికి సమీకరణలు మరింత మారే అవకాశాలు లేకపోలేదు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి

దీంతో మంగళవారం జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు కేంద్రాల ప్రారంభానికి చర్యలు చేపట్టారు. 183ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 113 పిఎసిఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో 3,46,739 ఎకరాల్లో వరి సాగు చేశారు. 9,61,046మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో 4,15,559 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఇందుకు గాను 1.03 కోట్ల గన్నిబ్యాగులు అవసరముండగా ప్రస్తుతం 61 లక్షల గిన్ని బ్యాగులు అందుబాటులో ఉంచారు. మిగిలిన 42 లక్షల గిన్న బ్యాగులు త్వరలో అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు జిల్లాలో 8 క్రస్టర్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క క్లస్టర్‌కు 40 లారీలను అందుబాటులో ఉంచి 320 లారీలలో ధాన్యాన్ని తరలించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికను రూపొందించారు. అవసరమైతే క్రస్టర్ల సంఖ్యను పెంచనున్నారు. నవంబర్‌లో 1.05 లక్షలు డిసెంబర్‌లో 1,05 లక్షలు, అక్టోబర్‌లో 1.03 లక్షలు , జనవరిలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించడంతో కేంద్రాలు ప్రారంభించే పనుల్లో నిమగ్నమాయ్యరు.

# పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**మోటకొండూర్ ప్రభాతవార్త :** మండల పరిధిలోపి నాంచారిపేట గ్రామంలోని 227 పోలింగ్ బూతును అదరపు కలెక్టర్ జి. విరారెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సౌకర్యం, ఫర్నిచర్స్, ఏరాటు చేయాలని, పోలింగ్ బూత్‌లలో అన్ని వసతులను సమకూర్చాలని అధికారులు ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ఓటర్లు ఈనెల 30వరకు నమోదు చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో వీరస్వామి ఏఎస్ఐ దేవేందర్, పోలీస్ సిబ్బంది అభిట్ బిఎల్లోలు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, కరోబార్ గంధమల్ల, బిక్షపతి గ్రామపంచాయితీ సిబ్బంది నర్సమ్మ, బిక్షపతి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఆలేరు ఎదురుదెబ్బ

## -పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

## -కండువా కప్పి ఆహ్వానించిన ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత



**గుండాల ప్రభాతవార్త :** మండలంలోని వెల్మజాల గ్రామ మాజీ సర్పంచ్ మేకల రమేష్, సంగి రాజేష్‌తో పాటు పాచిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు సిరిపురం సైదులు, పందుల వెంకటయ్యతో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన 300 మంది కార్యకర్తలు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ గొంగిడి సునీతా, నల్గొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన మాజీ సర్పంచచ్ మేకల రమేష్ మాట్లాడుతూ.. ఆలేరు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, కేసీఆర్ ప్రవేశపెట్టిన మానిఫెస్టోని ప్రజలు సంతోషంతో స్వాగతిస్తున్నారని తెలిపారు. అతి త్వరలో కాంగ్రెస్ పార్టీ నుండి భారీ వలసలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి.ఖలీజ్, మాజీ జడ్పిటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, వెల్మజాల సర్పంచ్ సంగి బాలకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలుకొండ రాములు, పార్టీలో చేరినవారు ఎలాగందుల ఎల్లయ్య, నేర్రాముల భాస్కర్, అంగడి హరీష్, పిల్లమర్రి బాలరాజు, అయితగాని సాయి, సిరిపురం ఎల్లేష్, నారగని దయాకర్, అత్తి వెంకటయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి అనంతగిరి ఎంపీపీ ?



**అనంతగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కడంతో రాజకీయ నాయకుల మార్పులు, చేర్పులు ఊపందుకున్నాయి. రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని చాణక్య నీతి నిజమే అనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుకు సన్నిహితుడుగా ఉంటూ బీఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ శశిధర్‌రెడ్డికి సహచరుడుగా ఉంటూ 2019లో జరిగిన ఎంపీపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసీల సహాయంతో ఎంపీపీగా ఎన్నికైన చిందూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారని సమాచారం. గత కొన్ని రోజులుగా ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీకు సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొంటున్నప్పటికి అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎంపీపీ పదవి ఉన్నప్పటికి తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని, పదవులు లేని వారికి ప్రాధాన్యత ఇచ్చారంటూ పలు మార్లు బహిరంగంగా ప్రకటనలు చేశారు. అప్పటి నుండే ఆయనకు ఎమ్మెల్యే గొల్లమల్ల యాదవ్‌కు మరింత దూరం పెరుగుతూ వచ్చింది. మొదటి నుండి ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు మాటకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఉండేవారు. ఆయన పార్టీ మారితే తాను కూడా తప్పనిసరిగా పార్టీ మారుతానంటూ విలేకర్లతో పలుమార్లు బహిరంగంగా చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే చందర్‌రావు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముకంగా ఉండడంతో ఎంపీపీ సైతం పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఎంపీపీతో పాటు ఓ మండల ప్రజాప్రతినిధి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, ముగ్గురు సర్పంచ్, పలువురు నాయకులు పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా అనంతగిరి మండల పార్టీ ముఖ్య నాయకుడు సైతం కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగాఉంటున్నారు. ఆయనకు కూడా పార్టీ మారుతారని కాంగ్రెస్‌లోమం చేరుతారని విస్తృత ప్రచారం జరిగింది. కానీ మంగళవారం ఆ ముఖ్యనాయకుడి ఇంటికి చిలుకూరి మండల ప్రజాప్రతినిధి స్వయంగా వెళ్ళి ఆ నాయకుడితో మాట్లాడి నియోజకవర్గ ప్రజాప్రతినిధి వద్దకు నేరుగా తీసుకుని వెళ్ళి మాట్లాడించినట్లు సమాచారం. దీనితో ఆ నాయుకుడు సానుకూలంగా స్పందించి పార్టీ మారే ఆలోచనను విరమింపజేసినట్లు వినికిడి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వలసల పర్వం మరింత ఊపందుకునే అవకాశాలు ఉన్నాయని ఈ చేరికలతో ఎవరికి లాభం .. ఎవరికి నష్టం అనేది ఓటర్లే నిర్ణయిస్తారని రాజకీయ విశ్లేషకుల భావన. ఏది ఏమైనప్పటికి మండలంలో కాంగ్రెస్ పూర్వ వైభవం సంతరించుకోవడానికి అవకాశాలు ఏర్పడ్డాయని పలువురు రాజకీయ నాయకులు భావిస్తున్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**చింతలపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త :చీ**

గ్రామాల్లో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండపరిధిలోని యర్రకుంటతండా గ్రామానికి చెందిన రాగి నాగేశ్వరరావు గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తుండటంతో సమాచారం తెలుసుకొని ఆ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బీర్లు, ఆఫీసర్ ఛాయిస్, బ్లూ క్వార్టర్స్ 3, ఓల్డ్ అడ్మిరల్ క్వార్టర్స్- 11 అక్రమ మద్యం స్వాధీనపరుచుకొని అతడిని పట్టుకొని పీఎస్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వలిగొండలో వాహన తనిఖీలో పట్టుబడిన రూ.2,38,500



**వలిగొండ ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కమిషనర్ ఆదేశానుసారం నిర్వహిస్తున్న వాహన తనిఖీలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్థాలో మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించగా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామానికి చెందిన పాక కృష్ణయ్య తన వాహనంలో రూ.2,38,500 తీసుకేలుతుండగా తనిఖీలో పట్టుబడగా ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేయడం జరిగినట్లు ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు. తగిన ఆధారాలు చూపించి ఎన్నికల అనంతరం తన డబ్బులు తీసుకువెల్లవచ్చునని, ఎలాంటి ఆందోళన చెందవద్దని అతనికి భరోసానిచ్చారు. ఎవరైనా ఎన్నికల నిబంధలను పాటిస్తూ రూ.50వేలు కంటే ఎక్కువ నగదును తమ వెంట తీసుకు వెల్లవద్దని ప్రజలను కోరారు.

# మునుగోడు అసెంబ్లీని సిపిఐకి కేటాయించాలి : పల్లా వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త)

కాంగ్రెస్-సిపిఐ పార్టీల పొత్తుల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గంను సిపిఐకి కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పార్టీ పొత్తుల్లో పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ-కాంగ్రెస్ పొత్తుల్లో మునుగోడు సీటును సిపిఐకి కేటాయించాలన్నారు. మునుగోడును సిపిఐకి కేటాయిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిగతా 11 అసెంబ్లీ స్థానాల్లో సిపిఐ ఓట్లు కాంగ్రెస్‌కు బదిలీ అయ్యి మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపుకు నాంది కానుందన్నారు. మునుగోడు విషయంలో తమ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసి పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా నర్సింహారెడ్డి, గన్న చంద్రశేఖర్, గోద శ్రీరాములు, నెల్లికంటి సత్యం, బెజవాడ వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, బొలుగూరి నర్సింహా, తీర్పారి వెంకటేశ్వర్లు, గురుజ రామచంద్రం, బొడిగె సైదులు, మండవ వెంకటేశ్వర్లు,



నలపరాజు రామలింగయ్య, లొడంగి శ్రావణ్‌కుమార్, దుబ్బాక భాస్కర్, పల్లె శేఖర్‌రెడ్డి, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సత్యం, పగిళ్ల మోహన్‌రెడ్డి, బద్దుల సుదాకర్, టంగుటూరి రాములు, కొందూరు విప్లవ్, పొట్ట సత్యం, మహంకాళి యాదయ్య తదితరులున్నారు.

# ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

బీబీనగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచు అరిగె సుదర్శన్, ఆలయ ధర్మకర్తలు సోము రమేష్, డప్పీకార్ రాజేశ్వర్, ఉప సర్పంచు కొండూరి వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షులు నకిర్త బాలరాజు తదితరులున్నారు.

# ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీలః కుందూరు జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 17

ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలం కొట్టాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హమీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు



సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మొసంగి వెంకటేశ్వర్లు, రావుల శ్రీనివాస్‌యాదవ్, దుండిగల నర్సింహా, మధు, అంజయ్య, మట్టయ్య, ఉన్నం విజయ్ పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద అన్నదానం

బీబీనగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నపూర్ణాదేవి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వేడుకల్లో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ మ్యానిఫేస్టో

## జడ్పీటిసి తరాల బలరామ్

కట్టంగూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయన్నారు. కాంగ్రెస్‌పార్టీ అమలుకు సాధ్యంకానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు, బలహీన వర్గాలకు మేలు చేకూర్చేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే రైతుబంధు కింద ఇస్తున్న పెట్టుబడి సాయం కాకుండా అధికారంలోకి రాగానే ఎకరానికి



రూ.13వేలు క్రమంగా ఐదేళ్ల పెంచుతూ గరిష్టంగా ఎకరానికి రూ. 16 వేలకు పెంచుతారని ప్రకటించారని గుర్తుచేశారు. దివ్యాంగులకు రూ.6 వేలు, ఆసరా పెన్షన్ రూ. 5వేలకు క్రమంగా పెంచుతానని చెప్పడం ఎంతో సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పని నాయకుడని కొనియాడారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు అందించడం, వంట గ్యాస్ రూ.400కు ఇవ్వడం పేద కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ. 15లక్షలు పెంచడం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు దోహద పడుతుందన్నారు. తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం పంపిణీ,తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా వర్తింప జేయడం పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్, నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గడపకూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను తరాల బలరామ్ కోరారు.

# ఎన్నికల అధికారి పర్యటన

## పలు పోలింగ్ కేంద్రాల సందర్శన

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త



సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నకిరేకల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ హేమంత్‌కేశవ్‌పాటిల్ మంగళవారం కట్టంగూర్, అయిటి పాముల పోలింగ్‌కేంద్రాలను సందర్శించారు.ఈసందర్భంగా ఆయా కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల సిబ్బందికి పలు సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ దొండెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజల్లో ఎంపిపి జెల్లా దంపతులు

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీసాయిమణికంఠ దేవాలయంలో శ్రీకనకదుర్గామాత పూజా కార్యక్రమంలో భాగంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య అంజమ్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ఒక్కో రోజు ఒక్కో నైవేద్యం ప్రత్యేకత. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి కొట్టారు సత్యనారాయణశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహనర్సద దంపతులు, మాజీ ఎంపిటిసి జెల్లా ఇందిరమ్మ, కడవేరు పూలమ్మ, పొడిచేటి నాగమణి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# మునుకుంట్లలో ఘనంగా దుర్గామాత ఉత్సవాలు

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని మునుకుంట్లలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవికి విగ్రహ దాత బొడ్డుపల్లి శ్రీరామ్,మంజుల కుటుంబ సమేతంగా పూజ నిర్వహించారు

# నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు : ఏపిఎం

కట్టంగూర్,అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలం పరిధిలో వరిధాన్యం కొనుగోళ్లను నేటి నుంచి ప్రారంభించనున్నట్లు ఏపిఎం చౌగోని వినోద ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆమె వివరాలను వెల్లడిస్తూ కొనుగోలు కేంద్రాల ప్రారంభించేందుకు జాయింట్ కలెక్టర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఆయా కేంద్రాల నిర్వాహకులు సకాలంలో అందుబాటులో ఉండాలని వినోద సూచించారు.

# జోనల్‌మీట్‌లో గురుకుల బాలికల ప్రతిభ

*నడిగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

9వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో నడిగూడెం సాంఘీకసంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఈ నెల 13 నుంచి 16 వరకు నల్లగొండ జిల్లా డిండి గురుకుల పాఠశాలలో జోనల్ మీట్ జరిగింది. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ నడిగూడెం గురుకుల బాలికలు సాధించారు. అండర్-19 క్యారమ్స్, ఖోఖోలో ప్రథమబహుమతి, టెన్నికాయిట్, వాలీబాల్‌లో ద్వితీయ బహుమతి, 200 మీటర్ల పరుగుపందెంలో తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. అండర్-17 విభాగంలో కబడ్డి, టెన్నికాయిట్, క్యారమ్స్‌లో ప్రథమబహుమతి, ఖోఖోలో ద్వితీయబహుమతి, 1500 మీటర్ల పరుగుపందెంలో తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. అండర్-14 విభాగంలో లాంగ్‌జంప్, చెస్‌లో ప్రథమ బహుమతి, కబడ్డి, టెన్నికాయిట్, లాంగ్‌జంప్, క్యారమ్స్‌లో ద్వితీయబహుమతిని గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ ధనవిజయలక్ష్మి తెలిపారు. నడిగూడెం బాలికలు జోనల్‌మీట్‌లో 17 బహుమతులను



గెలుచుకోవడంతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మంగళవారం విజేతలను అభినందించారు. ఇందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ సుధ, పిఇటి కరిష్మాను అభినందించి భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రోత్సహించాలన్నారు.

# బీఆర్ఎస్ మాట మీద నిలబడే పార్టీ కాదు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం నాయకులకు తాము చెప్పిన మాటపై నిలబడే తత్వం లేదని బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరుతున్నట్లు కోదాడ నియోజకవర్గం వైశ్య సంఘ నాయకులు ఒరుగంటి కిట్టు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను బీఆర్ఎస్ నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి వద్ద దశాబ్ద కాలంగా బీఆర్ఎస్ నేతగా పనిచేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకత్వం పలు హామీల విషయంలో మాట మీద నిలబడకపోవడం తనకు కష్టంగా అనిపించింది అన్నారు. దేశ అభివృద్ధి చెందాలంటే బీజేపీ లాంటి జాతీయ పార్టీతోనే సాధ్యమని భావించి బీజేపీలో చేరానన్నారు. కోదాడ నియోజకవర్గంలో బీజేపీ పటిష్ఠత కోసం సుశిక్షిత సైనికుడిలా పనిచేస్తానన్నారు. పార్టీ సూచనలను నిబంధనలను తూచా



తప్పకుండా పాటిస్తూ ఈ ఎన్నికలలో అభ్యర్థిగా ప్రకటించిన వారి గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చికోటి ప్రవీణ్, బొబ్బ భాగ్యరెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సాతులూరి హనుమంతరావు, వంగవీటి శ్రీనివాసరావు, చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అసమ్మతినేతలు కాంగ్రెస్‌లోకి..?

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ పట్టణంలో ప్రచారం జోరుగా సాగుతుంది. స్థానిక శాసన సభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, బీఆర్ఎస్‌లో పని చేస్తున్న నాయకులను పక్కన పెట్టారని, సరియైన గౌరవం ఇవ్వడం లేదని పలువురు సీనియర్ నాయకులు ఆయనకు టికెట్ ఇవ్వవద్దంటూ పలుమార్లు పార్టీ అధిష్టానానికి తెలియజేయడం జరిగింది. శనివారం మల్లయ్య యాదవ్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫామ్ ఇవ్వడంతో అసమ్మతి నాయకులు అలకపూనారు కోదాడ కాంగ్రెస్ టికెట్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతికి కేటాయించడంతో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం మాజీ ఎమ్మెల్యే, మాజీ బీఆర్ఎస్ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డిలను వారి నివాసాలలో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరి తమకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ అసమ్మతినేతలు తాము కాంగ్రెస్‌లో చేరేది లేనిది త్వరలో తెలియజేస్తామని ఉత్తమ్‌కు చెప్పినట్లు సమాచారం.

## కోదాడలో ముఖ్యమంత్రి కేసీఆర్ సభ స్థల పరిశీలన

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



ఈనెల 29న కోదాడలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యదవ్ డిఎస్పీతో కలిసి మంగళవారం పరిశీలించారు. కటకొమ్ము గూడెం రోడ్డులోని వంటిపులి గోపయ్య నగర్‌లో హెలి ప్యాడ్ ల్యాండింగ్, సీఎం కేసిఆర్ ప్రసంగించే సభ స్థలాన్ని పరిశీలించి సభకు అనువుగా గుర్తించారు. కాగా గత 2018 ఎన్నికల్లో ఇదే స్థలంలో కెసిఆర్ సభ నిర్వహించి ఎమ్మెల్యేగా బొల్లం విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రాము, ఎపిఎ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీను, గ్రంధాలయ ఛైర్మన్ రహీం, కౌన్సిలర్ ఖదీర్, వంటిపులి శ్రీను, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.


## దుర్గా మాతను దర్శించుకున్న జడ్పి మాజీ చైర్ పర్సన్

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను మాజీ జడ్పి చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా దుర్గామాత అన్నపూర్ణ దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, నాయకులు మొకిలే విజేందర్, హన్మయ్య చారి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, పందిరి శ్రీను, చింతలపల్లి మునీందర్ రెడ్డి, మ్యాకల రాజు, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వార్త



## ఇన్‌చార్జి ఎంపిడిఓగా సయ్యద్ ఇమామ్

*నడిగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

నడిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రయ్యను డిఆర్‌డిఎ కార్యాలయానికి బదిలీ చేస్తూ మంగళవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సయ్యద్ ఇమామ్‌కు పూర్తిస్థాయి ఎంపిడిఓ బాధ్యతలను అప్పగిస్తున్నట్లు కలెక్టర్ సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సయ్యద్‌ఇమామ్ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు.

## అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం

*నడిగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

దేవినవరాత్రుల్లో భాగంగామంగళవారం దుర్గాదేవి భక్తులకు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. మండలంలోని నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, వల్లాపురం, రామాపురం తదితర గ్రామాల్లో శరన్నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. పలువురు దంపతులు ఈ సందర్భంగా పీటలపై కూర్చున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*అనంతగిరి, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన పలువురు నల్గొండ ఎంపీ మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం వెంకన్న, కోటయ్య, సంద్రయ్య, మల్లయ్య, నర్సింహా, కొండపల్లి రవి, నాగరాజు, కిషోర్, పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేగ కొండయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యాబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లె చుక్కయ్య పాల్గొన్నారు.

## దుర్గమాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- జడ్పిటిసి కుమార్**

*చందుర్తి, ప్రభాతవార్త.*

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు నాగం కుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని భగవంతున్ని కోరారు. ఈ సందర్భంగా జడ్పిటిసిని అమ్మవారి కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్, నాయకులు గంప పవన్, తాళ్లపల్లి కాశీనాథ్, చింతలపల్లి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొమ్మిది ఏళ్లలో బిఆర్ఎస్ ముస్లింలకు చేసింది ఏమీ లేదు

## - బిజెపి, చందర్ ఎజెండా ఒక్కటే

గోదావరిఖని, ప్రభాతవార్త.

తొమ్మిదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ ముస్లిం, మైనారిటీలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు యాకుబ్ పాషా ఆరోపించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండంలో ఎమ్మెల్యే చందర్ ఇప్పటి వరకు తమ సంక్షేమానికి ఎలాంటి నిధులను కేటాయించలేదని, ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమీపంలోని షాదిఖానాను గతంలో రూ.25లక్షలతో తాము ప్రారంభించామని, అప్పటి నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని ఆక్షేపించారు. ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు నిధులు కేటాయించామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే మైనారిటీ కళాశాలను ఏర్పాటు చేసి, రెండు కోర్సులు ప్రారంభించామని, కనీసం మరిన్ని కోర్సులు కూడా ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నాలుగు శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ అనేక మంది లబ్ధి చేకూరిందని, ఇప్పుడు 12శాతం ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని వాపోయారు. ఎమ్మెల్యే ముస్లింలను అణగదొక్కే ప్రయత్నం చేశారని, ఈ ప్రాంతంలో ఏ ఒక్క ముస్లిం నాయకుడికి కూడా నామినేటెడ్ పోస్టు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. త్వరలో మరికొందరు మైనారిటీ నాయకులు టిఆర్ఎస్ నుంచి తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిజెపి, రామగుండం ఎమ్మెల్యే జెండా ఒక్కటేనని, ముస్లిటంలకు వ్యతిరేకంగా పరిపాలన సాగించారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో నజీముద్దీన్, హఫీజ్, ఫజల్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



దేవీనవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మంగళవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం దేవాలయం చైర్మన్ మార్వాక చంద్రకళ రమేష్ ఎమ్మెల్యే శ్రీదర్‌బాబును సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, మాచిడి రవితేజగౌడ్, మంథని సత్యం,పేరవేన లింగయ్యయాదవ్, గోటికార్ కిసన్, పర్శవేన మోహన్, చొప్పకట్ల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

## సర్పంచ్, ఎంపిటిసితో సహా - పార్టీలోకి ఆహ్వానించిన రామగుండం అభ్యర్థి రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని ఎల్కలపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరినీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం మధ్యాహ్నం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామ సర్పంచ్ చిట్టబోయిన స్వరూప ఆమె భర్త చిట్టబోయిన రాజ్‌కుమార్, ఎల్కలపల్లి ఎంపిటిసి పాలడుగుల సతీష్, ఉప సర్పంచ్ మాజీ 14వ డివిజన్ కార్పొరేటర్ కందుల సతీష్, ఆడెపు రాజేశం కాంగ్రె అభ్యర్థి రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, బొంల రాజేష్, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, టి.యుగేంధర్, కటుకు ధనుంజయ తదితరులున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేషనల్ అవార్డు అందుకున్న బీనవేని రవి గౌడ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేషనల్ అవార్డు బీనవేని రవి గౌడ్ అందుకున్నారు. ఈ నెల 15న న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రమనియన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందజేసిన వారితోపాటు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మాన్వీర్ సింగ్ పర్చా, నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, జిల్లా అధ్యక్షులు పానుగంటి రాజలింగం ఉన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

ముత్తారం, ప్రభాతవార్త.

మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇక తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం పారుపల్లి, ఖమ్మంపల్లి, సీతంపల్లి, శాత్రాజులపల్లి గ్రామాలకు చెందిన 100 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో మంథనిలోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ కేవలం మాయ చెబుతూ ప్రజలను నేడు, రేపు అంటూ మభ్య పెడుతూ పాలనను వెల్లదీస్తూ వచ్చిందని అన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంట్‌లకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, ఇందుకే కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్, బిజెపిల నుంచి చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల సోషల్ మీడియా కన్వీనర్ కోల విజయ్ గౌడ్, యువజన ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, నాయకులు గాదం శ్రీనివాస్, సీతంపేట మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు, నాయకులు బగ్గని శ్రీనివాస్, అల్లం నరేష్, రావుల కుమార్, ఇరుగురాల్ల రాయమల్లు, కన్నూరి బాపు, లింగం రామయ్య తదితరులున్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద్దపల్లి జట్టు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 15, 16 తేదీలలో వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్శిటీ మైదానంలో జరి గిన పదవ మహిళల సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో టిఎస్ఆర్ఎస్ నేరెళ్ల విద్యార్థులు పాల్గొన్నారు. గత రెండు రోజుల పాటు జరిగిన పోటీలలో ప్రతిభ కన బరిచినట్లు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి బాషబోయిన వాసు తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలో దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద బిజెపి మంథని అసెంబ్లీ ప్రభారీ అనిల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షుడు పెయ్యల కుమార్, దుర్గామాత భక్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గడ్డం చంద్రశేఖర్, కుందూర్ శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వారిని నియమిస్తూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నియమావళిని పాటిస్తూ, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బొంతల రాజేష్, సనా ఫక్రుద్దీన్ తదితరులున్నారు.



# గుర్రంపోడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్‌కి భారీ షాక్

*గుర్రంపోడ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

మండల పరిధిలో గల పలు గ్రామాల నుండి మంగళవారం మాజీ మంత్రి సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో సర్పంచులు మరియు ఎంపిటిసిలు బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లోకి వెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు నాయకులూ మాట్లాడుతూ తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారు. మరియు తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం మరియు నిరుద్యోగ భృతి, రైతులకు రుణమాఫీ అని తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి ప్రభుత్వం అందరిని మోసం చేసుకుంటూ కాలం గడుపుతున్నారని వాపోయారు. ఇప్పుడు ప్రకటించిన మానిఫెస్టో వేరే పార్టీ నుండి కాపీ కొట్టినలా ఉందని వాపోయారు. తెలంగాణ ఇచ్చినది సోనియమ్మ తల్లి మన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని తెలియపరచారు. ఊహించిన దానికంటే జనాలు మీటింగ్‌కు ఎక్కువ సంఖ్యలో రావడాని జనారెడ్డి సంతోషం వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో జైవీర్‌రెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గుర్రంపోడ్ మండల జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, సర్పంచ్ సయ్యద్‌మియా, ఉట్లపల్లి సర్పంచ్ మాదార్ష, పాల్వాయి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బైరెడ్డి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వెంకటాపురం అచ్చాలు, మొసంగి సర్పంచ్, నడికూడ, చేపూరి నుండి పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుర్రంపోడ్ మండలంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు

*గుర్రంపోడ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలం పలు గ్రామాల నుండి పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ ఈటెల రాజేందర్ సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి పలువురు కార్యకర్తలతో పాటు బిజెపి పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో నాగిరెడ్డి, నాగార్జున చారి, మేకల వెంకన్న, తూటిపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి సత్యనారాయణ, వడ్డేపల్లి యాదగిరి, బొడ్డుపల్లి వెంకటేశ్, వెంకటాపురం శ్రీను, కిరణ్, యాదగిరి, శివ, లింగస్వామి, తదితరులు బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలి : తండు సైదులుగౌడ్

*నల్లగొండ : ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేసి రాష్ట్రంలో బిసిలకు 34 సీట్లు కేటాయించే విధంగా అధిష్టానం చొరవ చూపాలని ప్రతి పార్లమెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు బిసిలకు ఇవ్వాలని తిప్పర్తి మాజీ జడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తండు సైదులుగౌడ్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సైదులు గౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా నల్గొండ నియోజకవర్గంలో వార్డు మెంబర్‌గా, సర్పంచ్‌గా, జడ్పిటిసిగా గెలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని చంద్ర ఫౌండేషన్ పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మంది పేదలకు తన సహకారం అందించానని అన్నారు. నల్గొండ అసెంబ్లీ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాలుగుసార్లు గెలుపొందాడని ప్రస్తుతం నల్లగొండ అసెంబ్లీ బిసి అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోమటిరెడ్డిని కోరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్న మాట ప్రకారం బిసికి టికెట్ ఇచ్చి తన నాయకత్వాన్ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మరొకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నారాయణగౌడ్, మొగిలి శ్రీనివాస్ గౌడ్, చిరుమర్తి నరసింహ, కారింగు నరేష్, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

*కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త*



దేవరకొండ మండలం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గన్యనాయక్ తండా, ఆంబోతు తండాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రామవత్ జగన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు. మంగ్యనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 500 రూపాయలకు గ్యాస్, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు 4 వేల రూపాయల పింఛన్, రైతు బంధు కింద ఎకరానికి 15 వేల రూపాయలు, ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుఖ్య నాయక్, తుకారాం, ఖదీర్, సేవా నాయక్, రమేష్ నాయక్, శివ, పంగ శివ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో భాగంగా రూ.3.6లక్షలు నగదు సీజ్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వంగమర్తి చెక్పోస్ట్ వద్ద ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా 3.6 లక్షలు నగదు పట్టుబడింది. ఎన్నికల నియమాలు ప్రకారం వాహనదారులు వద్ద ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్ఐ సతీష్ వెల్లడించారు.

**నల్లగొండ వార్త**

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి రాష్ట్రంలో మొట్టమొదటి బిఫాం అందుకున్న పిల్లి రామరాజు యాదవ్

*నల్లగొండ : ప్రభాతవార్త*



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మొట్టమొదటి బిఫామ్‌ను నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిల్లి రామరాజు యాదవ్ మంగళవారం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండా సురేందర్‌రెడ్డి నుండి హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిఫాం అందుకున్నారు. ఇదే సందర్భంలో మేడ్చల్ నియోజకవర్గానికి తీన్మార్ మల్లన్న బిఫాం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్‌దీప్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీ పరంగి రాము, రాష్ట్ర ముఖ్య నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్

*నల్లగొండ : ప్రభాతవార్త*



అధికార బిఆర్ఎస్‌కు నల్లగొండ పట్టణంలో గట్టి షాక్ తగిలింది. నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని వ్యతిరేకించిన మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్ తన మద్దతుదారులైన ఆరుగురు కౌన్సిలర్లు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి మాజీ మంత్రి, భువనగిరి ఎంపి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ అసెంబ్లీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. రమేష్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు ఖయ్యుంబేగ్, ప్రదీప్ నాయక్, అశ్విని భాస్కర్‌గౌడ్, సాయిశ్రీ సందీప్, రాష్ట్ర హౌజ్ కమిటీ సభ్యుడు అజీజుద్దిన్, రామలింగాలగూడెం ఎంపిటిసి ముత్తినేని అనూష, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కాంగ్రెస్‌లో చేరారు.

## బెల్టు షాపులో మద్యం పట్టివేత

*కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కెష్య తండా గ్రామపంచాయతీ పరిధిలో గల జోగియా తండాలో రామావత్ బోడ బెల్టు షాప్ నిర్వహిస్తుండగా సుమారు రూ.10,300 విలువ చేసే మద్యాన్ని పట్టుకోని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, జగన్ నాయక్, కానిస్టేబుల్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## భారీ మెజార్టీతో చిరుమర్తి లింగయ్యను గెలిపించాలి - మనోజ్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త*



నకిరేకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిచేవిధంగా ప్రజలు ఆశీర్వదించాలని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింయగ్య తనయుడు చిరుమర్తి మనోజ్ మండల ప్రజలను కోరారు.సోమవారం చెర్వుగట్టులో స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార కార్యక్రమానికి చిరుమర్తి లింగయ్య శ్రీకారం చుట్టగా మనోజ్ మండల కేంద్రంలో వ్యాపారస్తులు మరయిఉ ఇంటింటికి వెళ్ళి తన తండ్రి గెలుసుకు సహకరించి నిరుపేదల మరయిఉ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని చూసి మరింత అభివృద్ధి పరిచే అవకాశం కల్పించాలని పెద్దలు, యువకులు, మహిళలను కోరారు.జనహృదయ నేత చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించి నకిరేకల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు.

## బూత్ కమిటీల ఎన్నిక

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి గ్రామంలో కూడా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి గడపకు బిఆర్ఎస్ అభివృద్ధి చేరేవిధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి బెండల్ పహాడ్ ఇంచార్జ్ బండ జగన్మోహన్ రెడ్డిలు అన్నారు.మంగళవారం మండలంలోని బెండల్ పహాడ్ గ్రామంలో బూత్ కమిటీల ఎన్నికలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, అమ్మనబోలు సర్పంచ్ బద్దం వరలక్ష్మీ రాంరెడ్డి, స్థానిక సర్పంచ్ ఎడమ శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో.. అన్ని వర్గాలకు మేలు..

*చిట్యాలరూరల్,అక్టోబర్ 17, ప్రభాతవార్త*



త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని చిట్యాల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్,బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు, బలహీన వర్గాలకు మేలు చేకూర్చేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే రైతుబంధు కింద ఇస్తున్న పెట్టుబడి సాయం కాకుండా అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.13వేలు క్రమంగా ఐదేళ్ల పెంచుతూ గరిష్టంగా ఎకరానికి రూ. 16 వేలకు పెంచుతారని ప్రకటించారని గుర్తుచేశారు.వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మళ్లీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గడపకూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# ఎన్నికలకు పోలీస్ అధికారులు పూర్తి సిద్ధంగా ఉండాలి

### జిల్లా యస్.పి కె.అపూర్వరావు

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*






తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులకు తమపరిధిలో ఉన్న పోలీస కేంద్రాలపై అవగాహన, అన్ని ఏర్పాట్లతో పూర్తి సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ ఆడిటోరియంలో సెక్టోరియల్ పోలీస్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్స్ సంద ర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు.చెక్ పోస్టుల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంబంధిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనలు చేశారు. శీశీగి టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో ఉండే అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను అధికారులకు తెలియజేశారు . పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుట పై పలు సూచనలు చేశారు.పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్‌సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,చౌటుప్పల్ డిఎస్పీ మోగిలయ్య, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా నాయక్,సిఐలు, ఎస్సైలు, సెక్టరియల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్

*కేతేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రం హైస్కూల్ స్వీపర్ పెరిక లింగయ్య అనారోగ్యానికి గురవడంతో కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ మంగళవారం వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యండి యూసుఎ జానీ, కేతేపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్టె అంతయ్య, మట్టె భద్రమ్మ, పల్లెవీరమ్మ, పల్లె లలిత, దండెం మంగమ్మ, మనిమద్దె రాములు, మనిమద్దె పద్మ, జొన్నగడ్డల బలశౌరి, ఏర్పుల బక్కయ్య, నాగారం యాదయ్య, మట్టె రాజులు, మట్టె సంతోషమ్మ, పెరిక భాగ్యమ్మ, పెరిక శ్రీకృప, నందిపాటి ప్రకాశం, నందిపాటి అంద్రయ్య, పెరిక నరేష్, అలగు బెల్లి రాంరెడ్డి, మాదాసు జోజఫ్, బొజ్జ అబ్రహం తదితరులు ఉన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు ఆశీస్సులను అందించిన అమ్మవారి సన్నిధిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి సంధ్యలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు పూజలలో పాల్గొన్న ఉషయ్య,భూపాల్‌రెడ్డిలకు కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు,మండల ముఖ్యనాయకులు, గ్రామ నాయకులు, యువ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల నిర్వహణకు విరాళం అందించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త*


దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాలలో పాల్గొనడానికి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను ఉత్సవాలు నిర్వహిస్తున్న భవాని మాత మాలాధరులు మంగళవారం ఆయన నివాసంలో కలుసుకుని ఆహ్వానించగా తప్పక హాజరవుతానని తెలుపుతూ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి రూ.10,000 విరాళం అందజేశారు.ఎమ్మెల్యే విరాళానికి వారు కృతజ్ఞతల తెలుపుతూ ఆశీర్వదించారు.కార్యక్రమంలో దుర్గాభవాని మాతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరు తప్పక పాటించాలి : జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు




సూర్యాపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త : మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ యమ్ సిసి,యఫ్ యస్ టి,యస్ యస్ టి ఎన్నికల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమాలని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై సి విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియో, లైవ్ ఫోటోలతో ఫిర్యాదు చేయవచ్చునని ,అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చు అని తెలిపారు .ఈ సందర్భంగా సువిధ యాప్ గురించి వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుండి ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ఎక్కడైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగుమూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలిపారు. ఎన్నికల అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ,ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల పనితీరుపై మండలాల వారిగా సమీక్షించారు .ఎన్నికల కమిషన్ రూపొందించిన సి విజిల్ యాప్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సి విజిల్ ద్వారా ఫిర్యాదులు పారదర్శకంగా ఉండాలన్నారు. జిల్లాలో సి విజిల్ ద్వారా 43 ఫిర్యాదులు వచ్చాయన్నారు వీటిని100 నిమిషాలలోపు పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది రిటర్నింగ్ అధికారి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దన్నారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది స్థానికంగానే ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీసులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. సరిహద్దుల్లో చెక్పోస్టులను బలోపేతం చేయాలని తెలిపారు. అన్ని టీములు విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. స్టేషన్ ల వారిగా లోకేషన్స్ ,క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఏ వెంకట్రెడ్డి, ఆర్డిఓ వీర బ్రహ్మాచారి, డీఎస్పీలు నాగభూషణం ,రవి, ఎన్నికల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక : ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 17 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి మండలం చక్కోతండా, త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ , వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కుర్ర దత్తునాయక్, కుర్రా రాములు, గణేష్, రమావత్ తులస్య, బాలు, రమావత్ బలరాం, చీనా, కుర్ర బాలు, సుధాకర్, ఇరుగు సైదులు, రావులపాటి బిక్షం, కలకొండ మల్లయన, కలకొండ వేణులు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, అవిరెండ్ల సైదులు, బిక్కునాయక్, స్వప్నపురుషోత్తం, హరినాయక్, బాబురావు, బాలునాయక్, వజ్జ సోమయ్య, మేదరి పెదవెంకయయ, మేదరి సైదులు, ధర్మారపు వెంకన్న, మేదరి రవి, నాగరాజు, తిరుపతయయన, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్, జెసిలను కలిసిన జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ



నల్లగొండ : ప్రభాతవార్త : నల్గొండ జిల్లా కేంద్రంలో సమస్త జర్నలిస్టుల తరవున సంప్రదింపులు జరిపి భారీ ఎత్తున జరిగిన భూ ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించాలని నల్లగొండ హౌసింగ్ సొసైటీ సభ్యులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆక్రమంగా ప్రభుత్వ భూమిని జీవో నెంబర్ 59 ద్వారా పట్టాలు చేసుకున్న వారందరు ఎంతటి వారైనా సత్వర విచారణ పూర్తి చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళవారం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మొదట ఇచ్చిన సమాచారంతో కూడిన వినతిపత్రం తర్వాత పూర్తిస్థాయి సమాచారంతో మరోకమారు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ని కలిసి వినతిపత్రం అందజేసి పూర్తి ఆధారాలను సమర్పించారు. పరిశీలించిన కలెక్టర్ తగు విచారణ జరిపి జర్నలిస్టులకు అందరికి న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని పానగల్లు రెవెన్యూ పరిధిలోని 148, 149 సర్వే నెంబర్లలో గొల్లగూడ రెవెన్యూ శివారులోని 370, 371లలో ఉద్దేశపూర్వకంగానే భూ ఆక్రమణ జరిగిందని రెవెన్యూ మున్సిపల్ అధికారులు గత 13 సంవత్సరాలుగా నివాసముంటున్నట్లు ప్రభుత్వ జీవో నెంబర్ 59 ప్రకారం రెగ్యులర్ చేయాలని దరఖాస్తు చేసుకోవడంతో రెవెన్యూ అధికారులు ఏలాంటి విచారణ జరపకుండానే తప్పుడు ఇంటి నెంబర్లను కేటాయించారని ఆరోపించారు. నల్లగొండ తహసీల్దార్ ఇరిగేషన్ శాఖ పరిధిలోని సర్వే నెంబర్ 148, 149 లలో పానగల్లులోని ఎస్ఎల్బీసి క్వార్టర్స్ ను భూమిని ఇంటి స్థలాలుగా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. ఈ విషయంపై గతంలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని వెంటనే విచారణ జరిపి సంబంధిత అధికారులపై ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కొంతమంది జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నల్గొండ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకులు దుర్గాప్రసాద్, కంచర్ల అంజయ్య, సత్యం, రవికుమార్, సైదులు, యాదయ్య, రాజశేఖర్, సైదులు, అశోక్, హరి, సభ్యులు ఉన్నారు.

## కేతేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



కేతేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన 200 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో తిరుగుడు జానికి రాములు (మాజీ సర్పంచ్) బట్టు సత్తయ్య, పుణ్యమూర్తి లింగయ్య, మన్నెం దుర్గయ్య, తిరుగుడు మల్లయ్య, తిరుగుడు శ్రీనివాస్, మన్నెం జితేందర్ బెల్లి వీరయ్య, చింతకాయల నాగరాజు, తిరుగుడు చంద్రయ్య, నన్ను సైదులు, బట్టు సైదులు, మండల పరమేష్, మేడబోయిన నరేష్, నల్లమద శ్రీనివాస్, మండల శివ, తిరుగుడు రంజిత్, తిరుగుడు నాగరాజు, మద్దెపూరి సోమయ్య, నల్లమద భద్రయ్య, నల్లమద భిక్షం, నల్లమద ఉపేందర్, తిరుగుడు గిరిధర్, తిరుగుడు శివ, ఎల్లబోయిన ఉమేష్, మంగపండ్ల రమేష్, మంగపండ్ల కిరణ్, మంగపండ్ల శ్రీకాంత్ బట్టు కృష్ణా, తిరుగుడు రాజశేఖర్, తిరుగుడు భరత్, చింతకాయల ప్రవీణ్, చింతకాయ దయాకర్, సింగం చరణ్, నల్లమద ఉపేందర్, బెల్లి నరేష్, బెల్లి హరీష్, బెల్లీ విష్ణు, మన్నెం జ్ఞానేశ్వర్,మన్నెం రమేషన, మన్నెం సురేష్, మల్లికార్జున్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### మిర్యాలగూడ టికెట్ కాంగ్రెస్‌కే కేటాయించాలంటూ..

# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు



–బిఎల్ఆర్ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర



మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త : మిర్యాలగూడ అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలంటూ నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల నుండి భారీగా తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ పొత్తుల్లో భాగంగా సిపిఎం కేటాయిస్తారన్న ప్రచారాల మధ్య సగటు కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తూ..దామరచర్ల మండలం రాళ్లవాగుతండా రాగ్యానాయక్ స్థూపం వద్ద నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులతో సేవ్ మిర్యాలగూడ నినాదంతో ప్లకార్డులు చేతబూని వేలాది మంది భారీ ర్యాలీతో పాదయాత్రతో ముందుకెళ్లారు. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా స్థానిక రాజీవ్‌చౌక్ వద్దకు చేరుకున్న ర్యాలీగా వెళ్లి రాజీవ్‌గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్‌పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయకపోవడంతో సామాజిక మాద్యమాల్లో అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, కార్యకర్తల, నాయకుల మనోభావాలను గౌరవించి పార్టీ అంతర్గత సర్వేలో తేలిన సమాచారం మేరకే పార్టీ టికెట్ కేటాయింపు ఉంటుందన్నారు. కావాలనే కొందరూ పార్టీ కార్యకర్తలను అయోమయానికి గురి చేయడం సరైంది కాదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉందని,మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేస్తామన్నారు. రాళ్లవాగుతండా, కొండ్రపోల్,కొత్తగూడెం, కృష్ణాపురం, గూడూరు గ్రామాల వద్ద దారి పొడవునా మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. భాణా సంచకాలుస్తూ పూలు చల్లుతూ బిఎల్ఆర్ భారీ ర్యాలీ పాదయాత్రకు అపూర్వ స్వాగతం పలికారు. పాదయాత్రలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి చలుకూరి బాలు,మహేందర్‌రెడ్డి,జగ్గారెడ్డి, పుట్టల సునీతక్రుపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మిడబోయిన అర్జున్, ఎంపిటిసిలు బెజ్జం సాయి, ఇజ్రాయిల్, సర్పంచులు కిరణ్, అంజిరెడ్డి, మాజీ ఎంపిపి జిందా, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్‌రెడ్డి, శాగ జయలక్ష్మి, నాగలక్ష్మి, అనిత, రుణాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండి అజారుద్దీన్, సిద్దునాయక్‌తో పాటు సజ్జల రవీందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, అబ్దుల్లా, నరేందర్, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 27 తులాల వెండి..15 వేల నగదు అపహరణ



మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త : మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో చోరి జరిగింది. కాలనీకి చెందిన మునుగోడు విష్ణు సోమవారం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి నల్లగొండలో శుభకార్యానికి వెళ్లారని తిరిగి మంగళవారం ఇంటికి చేరుగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం తెరిచి బీరువా పగలగొట్టి నగదు, వెండి అపరించక పోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



**నిడమనూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభకు జరగనున్న ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆర్వో కార్యాలయం, సహాయ వ్యయ పర్యవేక్షక పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వివిటిసి, విజిల్, ఏకగవాక్ష పద్ధతిలో సువిధ ద్వారా ర్యాలీలు, సమావేశాలు, వాహనాల అనుమతుల సెల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పోలీస్, తహసీల్దార్, ఎంపిడివోతో మోడల్ కోడ్ అమలు, తనిఖీలు, ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు. నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల గురించి తెలుసుకున్నారు. ఎంపిడివో, మోడల్ కోడ్ అధికారి ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ సీ విజిల్ ద్వారా ఫిర్యాదులు పోస్టర్లు, గోడ రాతలు, ఫ్లాగ్స్ గురించి వచ్చాయని, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ తనిఖీల్లో భాగంగా హాలియాలో రూ. 30 లక్షలు, త్రిపురారంలో రూ. 10 లక్షలు, నిడమనూరులో రూ. 3 లక్షలు సరైన ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ గాంధీనాయక్ తెలిపారు. అన్ని బెల్టుషాపులను మూసివేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న మోడల్ పోలింగ్ కేంద్రం, మహిళలు, దివ్యాంగులకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్లపై చర్చించారు. తక్కువ ఓటింగ్ శాతం నమోదైన ప్రాంతాలు, సున్నిత, సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి సారించాలని, శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడివో ప్రమోద్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ గాంధీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : ఎంపి ఉత్తమ్

### వెలిదండలో కాంగ్రెస్‌పార్టీలో చేరికలు



**గరిడేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని వెలిదండ గ్రామంలో ఎంపి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెలిదండ గ్రా మానికి చెందిన చెనగాని సాంబయ్య ఆధ్వర్యంలో 33 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన చెనగాని సాంబయ్య, చెనగాని రామయ్య, ఎలుగురి నర్సింహారావు, శంకూరి సూరయ్య, దూదిపాల వెంకన్న, అనంతు లింగయ్య, చెనగాని తిరపయ్య, చెనగాని అర్జున్, పుల్లేమళ్ల సైదులు, గుండు కనకయ్యతో పాటు 33 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలను ఎంపి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన విధానాల తో విసిగి కాంగ్రెస్‌పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ స్కీంలు ఖచ్చితంగా అమలుచేస్తామని తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలోలేరని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, గుండు రామాంజి, ఎరగాని నాగన్న, మూలగుండ్ల సీతారాంరెడ్డి, విజయ , చాంద్‌పాషా, బాల్దూరి సందీప్, గుండు వీరస్వామి, కందుల వెంకటేశ్వర్లు, సాంబయ్య, అంజయ్య, చారీ, లింగయ్య, ఓంకార్, అంజయ్య, రఘు, వీరప్రసాద్, కోటేశ్వరరావు, మట్టయ్య, కాముళ్ల కిరణ్, నర్సింహారావు, వెంకన్న, నాగరాజు, రామారావు, సురేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన శ్రీలతరెడ్డి



సమక్షంలో బిజెపిలో చేరిన శ్రీలతరెడ్డి

**నేరేడుచర్ల టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు సమాజంలో సేవ చేయాలని రాజకీయాలపై ఆసక్తి పెంచుకుని నాలుగు సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సేవ చేసేందుకు రాజకీయ వేదికకోసం తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరటం జరిగిందని, అక్కడ ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు సేవ చేస్తున్నట్లు తెలిపారు. కాని నేడు నా ఆశయాలకు అనుగుణంగా బిఆర్ఎస్‌లో పాలన పద్దతిలేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పాలన అందించడంలేదని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, దశాబ్దకాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న మోడి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు నచ్చి ఎంతో విశ్వాసంతో బిజెపిలో చేరిన ట్లు తెలిపారు. పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తు పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 300మంది బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి పార్టీల నుంచి బిజెపిలో చేరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, అధికార ప్రతినిధి కిషోర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు



**చింతలపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఈ మండలకేంద్రం ఇరు రాష్ట్రాల సరిహద్దు కావడంతో మద్యం, నగదు నియంత్రణ కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారు య ంత్రాంగం ప్రత్యేక దృష్టిని సారించిందని తెలిపారు. అధికారులు సంయుక్తంగా ఉండి నిరంతరం ప్రత్యేక నిఘాతో పర్యవేక్షిస్తూ వాహనాల తనిఖీలు చేపడుతున్నారన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో మద్యం అక్రమ రవాణా కాకుండా కట్టడి చేసే చర్యలు తీసుకుంటూనే నగదు కూడా సరఫరా కాకుండా వాహనాలు విస్తృత తనిఖీలు చేపట్టి చెక్ పెడుతున్నారు. ఎన్నికల దృష్ట్యా యంత్రాంగం ముందస్తుగా సిద్ధమవుతూ చెక్‌పోస్టుల ఏర్పాటుతోపాటు, మౌలిక వసతులు సమకూర్చామని, ఒక వ్యక్తి రూ. 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకు వెళ్లరాదని, ఒకవేళ ఎవరైనా తీసుకు వెళితే నగదు సంబంధించి రశీదు, ధృవపత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే పట్టుబడిన నగదును సీజ్ చేస్తామని వాహనదారులకు ఎస్ఐ హెచ్చరించారు.

# ఎక్సైజ్ దాడులు

## - ముగ్గురి అరెస్ట్, 47 లీటర్ల సారా స్వాధీనం



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సూర్యాపేట డిటిఎఫ్ మరియు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలుచోట్ల దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. మఠంపల్లి మండలం చౌటపల్లికి సారా తరలిస్తున్న భూక్యా గోవిందును అరెస్ట్‌ను అరెస్ట్ చేసి ఒక టివిఎస్ ఎక్స్ఎల్ బైక్, 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకోగా అలాగే కొత్తతండా భూక్య సేవా మఠంపల్లికి సారా తరలిస్తుండగా అతన్ని అరెస్ట్ చేసి 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి టివిఎస్ ఎక్స్ఎల్ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మఠంపల్లి మండలంలోని అవిరేణికుంటతండా నుండి పెదవీడుకు సారా తరలిస్తున్న బాణోతు కొండాను అరెస్ట్ చేసి అతనినుంచి 15 లీటర్ల సారా, హీరో బైక్‌ను స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, దివ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ శివకృష్ణ, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, సిబ్బంది ధనుంజయ్, నరేష్, ప్రవీణ్, నాగయ్య, నాగమణి, రఫీ, నాగరాజులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ భువనగిరి అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



**భువనగిరి (ప్రభాతవార్త :** మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మిషన్ తెలంగాణ 2023 ఎన్నికలలో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ఇంచార్జి సోము వీర్రాజు, శ్రీకాంత్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రావుతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే సత్యవతికి, ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ యువతి ప్రవళికకి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి తెలిసేలాగా ప్రజలకు చేరవెయ్యాలని శక్తి కేంద్ర ఇన్చార్జిలకు, బూత్ అధ్యక్షులకు అసెంబ్లీ ఎన్నికల కోసం దిశా నిర్దేశం చేశారు. పార్టీ నిర్దేశించిన బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తేందుకు ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చెయ్యాలని పిలుపునిచ్చారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల పేరుతో నిధులు మింగేశాడని, ఉద్యోగాలు భర్తీ చెయ్యకుండా తన కుటుంబ సభ్యులకు రాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రతీ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గ్రౌండ్ లెవెల్‌లో పనిచేసి భువనగిరి ఖిల్లా మీద బీజేపీ జెండా ఎగురవెయ్యాలని, అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పాశం భాస్కర్, కర్నాటి ధనుంజయ్, సిఎన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, దళిత మోర్చా జాతీయ నాయకులు వేముల అశోక్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య, మాజీ కౌన్సిలర్ పంచెద్దుల బలరాం, బీజేవై ఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు పరిశీలన

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, పర్యవేక్షణ, ప్రయోజనాలపై కేంద్ర శిక్షణ ఎఎస్‌ఓల బృందం నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండలం అవంతీపురంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్‌గ్రిడ్‌ను సందర్శించి నీటి లభ్యత సరఫరా శుద్ధి క్లోరినేషన్, ఇంటింటికి తాగునీరు అందించే విధానం, పైపులైన్ల నల్లాల ఏర్పాటు తదితర అంశాలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం వాటర్ గ్రిడ్ డిఈ అన్వర్, అర్‌డబ్ల్యూఎస్ డిఇ సంపత్‌కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలను మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిని అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎఇఇలు మౌనిక, జయవంత్‌రెడ్డి, వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దామరచర్ల(మిర్యాలగూడ),అక్టోబర్ 17 ప్రభాతవార్త

దామరచర్ల మండలంలో మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రగతియాత్ర చేపట్టి పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా శ్రీ మీనాక్షి అగస్తేశ్వరస్వామికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాడపల్లి, ఇర్కిగూడెం, టివిగూడెం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. అయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రగతియాత్ర సందర్భంగా వచ్చిన బిఆర్‌ఎస్ శ్రేణులకు పలువురు మహిళలు హారతులు, కోలాటాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి,ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపిపి దీరావత్ నందినిరవితేజ, జడ్‌పిటిసి అంగోతు



లలితహాతీరాం, వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొందూటి మాధవసిద్ధయ్య, కొత్త మరెడ్డి, ఎంపిటిసి అనంతలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, కొందూటి బుజ్జి, చిట్టిపోలు సైదయ్య, అనంద్, అశీర్వాదం, బైరం గోపి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులను పొట్టన పెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అమరవీరుల స్థూపన్ని తాకితే అమరవీరుల ఆత్మ శోభిస్తుందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాయలో పడద్దని, 60 సంవత్సరాలు నుండి ఏమి చేయని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు ఇస్తామని మరోసారి ప్రజలను వ ంభ్యపెడుతున్నారని టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు అన్నారు. మంగళవారం రాజాపేట మండలం రఘునాథపురంలో మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలో 5 గ్యారంటీలు ఇచ్చి అధికారం వచ్చిన తరువాత ఒక గ్యారంటీ కూడా అమలు చేయలేని పార్టీ కాంగ్రెస్ అని, రేవంత్‌రెడ్డి జీవితం అంత మోసాలు కుట్రలు కుతంత్రాలు సుభిక్షంగా అన్ని రంగాలలో గడిచిన 10 సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలో అగ్రగామిగా దూసుకుపోతున్న తెలంగాణ అభివృద్ధిని సర్వనాశనం చేయడానికి సిమంధ్రులు, కర్ణాటక దళారులతో చేయి కలిపి తెలంగాణ ప్రజలను ద్రోహం చేస్తున్నాడన్నారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మకుండా కేసీఆర్ వెంట నడిచి మరోసారి మన ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం తీసుకువచ్చి రేవంత్ రెడ్డి లాంటి దొంగలకి బుద్ధి చెప్పాల్సినటువంటి సమయం ఆసన్నమైందని డాక్టర్ తుంగ బాలు తెలియజేశారు.

# నమిల క్రాస్ రోడ్డు వద్ద రూ.1లక్ష స్వాధీనం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నమిల క్రాస్ రోడ్ వద్ద మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆలేరుకు చెందిన శరత్‌కుమార్ అనే వ్యక్తి బైక్‌పై రూ.1,04,160 నగదు తీసుకెళ్తుండగా సరైన పత్రాలు లేక లేని కారణంగా స్వాధీనం చేసుకున్నట్లు డిటిఓ ఆఫీసులో డిపాజిట్ చేయనున్నట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. సరైన పత్రాలను చూపించి భువనగిరి ఎలక్షన్ గ్రీవెన్స్ సెల్‌లో నగదును పొందవచ్చునని ఎస్ఐ తెలిపారు.

# ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

మోతె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:




గత రెండు సంవత్సరాల కాలంలో మండలంలో ఉపాధి హామీలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం చేసిన సర్వేపై మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. గత రెండు సంవత్సరాల కాలంలో 17 కోట్ల 64 లక్షల మండలంలోని 29 గ్రామపంచాయితీలలో ఉపాధి హామీలో చేసిన పనులకు చెల్లింపులు చేశారు. 19 గ్రామ పంచాయితీలలో జరిగిన తనిఖీలపై సామాజిక తనిఖీ బృందం తమ నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్‌కుమార్, ఎస్‌టీ యం. అజయ్, హెచ్ ఆర్ ప్రవీణ్, ఎస్ఆర్పీ రమేస్, విజిలెన్స్, అధికారి ఆషారాణి, ఎంపీడీఓ వెంకటాచారి, ఏపీఓ మహేస్, ఎంపీఈఓ హర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమావేశం

పెన్‌పహాడ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో వానకాల పంట కొనుగోలు కొరకు ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. తాసిల్దార్ మండడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మండలంలో ఐదు పీఏసీఎస్, నాలుగు ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణ సందీప్, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఈఓలు మనోజ్, గోపి, సంధ్య, రేణుక, సీఈఓలు సోమల నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# అన్నపూర్ణదేవిగా అభయ ప్రధానం

త్రిపురారం,17అక్టోబర్,ప్రభాతవార్త:



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు అభయప్రధానం చేశారు.మండల కేంద్రంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎంపిపి అనుమల పాండమ్మ-శ్రీనివాస్‌రెడ్డి,సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి-కవిత దంపతులతో పాటు పలువురు పుర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దాతల సహకారంతో భవాని మాలధారణ స్వాములకు ,భక్తులకు మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అదేవిదంగా మండలంలోని నీలాయిగూడెం, సత్యనారాయణపురం,తదితర గ్రామాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పాదయాత్రలో సొమ్మసిల్లి పడిపోయిన బిఎల్ఆర్

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మిర్యాలగూడలో సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కాంగ్రెస్ పాదయాత్ర పూర్తయిన సమయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నేత, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సొమ్మసిల్లి పడిపోయారు. మంగళవారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు దామరచర్ల మండలం రాళ్లవాగుతండా నుండి మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ ప్లైఓవర్ 16కిలోమీటర్ల వరకు పాదయాత్ర సాగింది. అకస్మాత్తుగా బిఎల్ఆర్ ప్లైవోవర్ వద్ద పడిపోవడంతో వెంటనే చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తలరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు. ప్రస్తుతం కోలుకుంటున్నారు.

# పేదల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ

మోతె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



పేదల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ కా ర్యక్ర మంలో భాగంగా కొ త్తగూడెం, తు మ్మలపల్లి మా మిళ్లగూడెం, హుస్సేన్‌బాద మోతె గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పీటీసీ మాత్రు నాయక్, మండల నాయకులు సామ వెంకటరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ యల్లయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

*మోతె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

క్రీడలు శారీరక మానసిక దృడత్వానికి దోహపడతాయని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో విశేష ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎందరో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాలను క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 20116 ద్వితీయ బహుమతి 12016, తృతీయ బహుమతి రూ. 8016, నాలుగో బహుమతి రూ.6016 అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తండు యాదమ్మ, మల్సూర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు పిట్టల నాగేష్, బొక్క



శ్రీనివాస్‌రెడ్డి, కొల్లేపల్లి నాగయ్య, రాపర్తి పుల్లయ్య, మట్టిపల్లి వెంకన్న, మట్టిపల్లి లింగయ్య, కల్పగిరి రమేస్, సైదులు, బ్రహ్మాచారి, పాల్గొన్నారు.

## మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణ

*మునగాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మునగాల గ్రామం భవాని నగర్‌లో మంగళవారం మారెమ్మ గుడి వీధి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తృతీయ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు దుర్గాదేవికి అన్నపూర్ణాదేవి అలంకరణ చేయడం జరిగింది. ఈ అలంకరణ సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి సుమారుగా 200 మంది గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, సర్పంచ్ సీహెచ్ ఉపేందర్, టీఆర్ఎస్ నాయకులు ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న ఓయూ విద్యార్థినేత నాగరాజు

*మునగాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడు సోమపంగు అక్కమ్మ రామయ్యల కుమారుడు సోమపంగు నాగరాజు అలియాస్ నాగేంద్రబాబు ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో పిహెచ్‌డీ విద్యను అభ్యసిస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అద్యక్షుడిగా కొనసాగుతున్నారు. తన చిన్నతనం నుంచి విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోచించి కమ్యూనిస్టు నేపథ్యం నుంచి వచ్చిన నాగరాజు మొదట ప్రజానాట్యమండలి, ఎస్ఎఫ్ఐ సంఘాలలో పనిచేశారు. ఇప్పుడు విద్యార్థి ఉద్యమ నేతగా ప్రజల ఆశీర్వాదం కోరుతూ షర్మిల ఆదేశాలతో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

## గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గ

*పెన్‌పహాడ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



దేవి శరన్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మూడో రోజు గాయత్రీ దేవిగా కనకదుర్గ భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాల గ్రామంలోని కనకదుర్గాలయంలో వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేశిరెడ్డి కోటిరెడ్డి సర్పంచ్ మామిడి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అనంతారంలో ఉత్సహంగా బతుకమ్మ వేడుకలు

*పెన్‌పహాడ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయానికి మహిళల మనోభావానికి ప్రతీకగా నిలిసిన బతుకమ్మ పండుగ నాగుగోవరోజు వేడుకలను మండలంలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి జయ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం మహిళలు ఉత్సహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత వేడుకల్లో హాజరై మహిళలతో ఏకమై సర్పంచ్ ఇంటి నుండి రామాలయం వరకు నిర్వహించిన బతుకమ్మల బారీ ర్యాలీలో పాల్గొని ఆందనోస్తవాలతో మహిళా కోలాటాల మధ్య మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అంతకుముందు కనకదుర్గ, రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, నాయకులు మామిడి అంజయ్య, గార్లపాటి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాపాదయాత్రకు హాజరైన నాయకులు

*మునగాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

: ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాపాదయాత్ర అల్లంపూర్ టు హైదరాబాద్, జరిగే పాదయాత్రకు మునగాల మండల కేంద్రం నుండి మునగాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్‌మాదిగ, సూర్యాపేట ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యయాదిగ, రంగారెడ్డి జిల్లా తలకొండ గ్రామం నుంచి జరిగే పాదయాత్ర కార్యక్రమంలో మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని సంఘీబావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే శీతాకాలం పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని, డిమాండ్ చేస్తూ అల్లంపూర్ టు హైదరాబాద్ వరకు జరిగే మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర కార్యక్రమానికి, అంతేకాకుండా నవంబర్ 7న జరిగే మాదిగల విశ్వరూపమహాసభకు లక్షలాదిమందిగా తరలిరావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అనుబంద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## బీర్ల అయిలయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

*ఆలేరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు వడ్డెర బస్తిలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య చెయ్యి గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అంగడి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, బీదని బాస్కర్, సుధాగాని సాగర్, ఆలేటి ఎల్లయ్య, వల్లపు గణేష్, గోపగాని మల్లేస్, వల్లెపు క్రాంతి, సందీప్, యాదగిరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

*మోతె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు సిద్దంగా ఉండాలని తాసిల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్వారం, సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఆరు వరి కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ పరిధిలో 11 సెంటర్లు, మాక్స్ సొసైటీ పరిధిలో మూడు సెంటర్లు, మండల వ్యాప్తంగా 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2203 రూ, బి గ్రేడ్‌కు 2183 రూ, చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు 17 శాతం తేమగల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. మధ్య దళాలను నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అరుణ, ఏపీఎం నరసింహా, సీఈఓలు అనంతరెడ్డి, ఉపేందర్ సీసీలు సీనయ్య, రామకృష్ణ, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి శ్రీ రాజగోపాల్ ని ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు.

*సూర్యాపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



పట్టణంలోని జిల్లా జడ్జి శ్రీ రాజగోపాల్ ని మంగళవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా జడ్జి ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. కేసుల దర్యాప్తు, కేసుల డిస్పోసల్, నేరస్తులకు శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారం మొదలుగు అంశాల గురించి చర్చించడం జరిగినది.

# అరాచక ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలి

**బొమ్మలరామారం ప్రభాతవార్త:**

తొమ్మిదిన్నర ఏళ్లుగా అవినీతి అరాచక కుటుంబ పాలన చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి కావాలని భగవంతుని కోరుకుంటున్నానని ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బొమ్మలరామారం మండలంలో రెండో రోజు గ్రామాలలో తండాలలో ఐలయ్య ప్రచార కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం బొమ్మలరామారం మండలంలోని చౌదరిపల్లిలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం మాచిన్ పల్లి, నాయకుని తండా, కాండ్లకుంట తండా, పిల్లిగుండ్ల తండా, మర్యాల చీకటి మామిడి గ్రామాలలో విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకులు పెద్ద ఎత్తున ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. మర్యాల చీకటి మామిడి ప్రచార బహిరంగ సభలో ఐలయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయినప్పుడు మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ ధనిక రాష్ట్రం కేసీఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మిగిలిపోయిందని, కేసీఆర్ కుటుంబం మాత్రం దేశంలోనే నెంబర్ వన్ ధనిక కుటుంబంగా మారిపోయిందన్నారు. డిసెంబర్ 3న కేసీఆర్ అవినీతి అరాచక పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన



ప్రజల స్పందన చూస్తుంటే ఆలేరులో లక్ష మెజార్టీతో విజయ దుందుభి మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే 40 రోజులు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి, గడప గడపన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తీసుకువెళ్లి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు సునీత రవీందర్ నాయక్, జిల్లా, నియోజకవర్గ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడవసారి బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలి

**మోత్కూరు ప్రభాతవార్త:**

తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మంగళవారం దాచారం, సదర్శాపురం, పాటిమట్ల గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాద్, దొండ నర్సయ్య, బండి రాజు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ.. మూడవసారి బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పార్టీ కోసం సైనికుల్ల పని చేయాలని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరసంచ్‌లు అండం రజిత రాజిరెడ్డి, వర్రె కవిత శ్రీనివాస్, దండబోయిన మల్లేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు,



సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగుల విష్ణుమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు,మెనిఫెస్టోపై విస్తృతప్రచారం చేయండి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రం గాంధీనగర్ కాలనీలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం 4వ బూత్ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మేఘా రెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపాలిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు ఘనగాని నరసింహ, కూరెల్ల పరమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎలక్షన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరం కష్టపడి, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేయాలని, 4వ బూత్ నుండి అత్యధిక మెజారిటీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసి ఎమ్మెల గాదరి కిశోర్‌కుమార్ గెలుపులో కీలక పాత్ర



పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచె గోవర్ధన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మెంట నగేష్ మున్సిపాలిటీ అధికార ప్రతినిధి, బూత్ ఇన్చార్జులు దాసరి ప్రవీణ్, కూరెళ్ల ఇంద్రశేఖర్, కూరెళ్ల రమేష్(ఆర్‌కే), కొమ్ము సైదులు, కూరెళ్ల శ్రీశైలం, కూరెళ్ళ ప్రభు సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పార్టీ చేరికలు

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇంద్రియాల, కనుముకుల గ్రామాల నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఇంద్రియాల గ్రామం నుండి బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బీమగౌని రాజారామ్ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జింక లక్ష్మయ్య, సీనియర్ నాయకులు శనిగారం చంద్రయ్య, మేకల భూపాల్ రెడ్డి, మొగిలిపాక శంకరయ్య, మొగిలిపాక మల్లయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కనుముకుల గ్రామం నుండి బీసీ సంఘం జిల్లా కార్యదర్శి పాక రమేష్ యాదవ్, ఎస్సి సెల్ మండల కార్యదర్శి చుక్క శంకరయ్య, దేవరపల్లి జంగారెడ్డి, గూడూరు వినోద్ కుమార్ రెడ్డి, వి.పవన్‌కుమార్, బాలు, రంజిత్ గౌడ్, శేఖర్ రెడ్డి, మహేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఏ.శ్రీశైలం యాదవ్, బాలరాజ్ యాదవ్, రాజేష్, అభి, భాను ప్రసాద్, భాను తేజ, వంశీ,



ఎస్‌కే.షబ్బీర్, దేవప్రసాద్, కమల్‌రాజ్, భాను, శ్రీధర్, కిరణ్‌కుమార్, జి.కిరణ్, కిరణ్, ఎండి.నవాజ్, ప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, నవీన్ యాదవ్, శేఖర్ యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోహన్, శ్రీశైలం, తోట శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, లింగస్వామి, టింగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

**బొమ్మలరామారం ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో శివ యువజన సంఘం మరియు కట్ట శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం దుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా ప్రజలకు దర్శనమిచ్చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ యువజన సంఘం అధ్యక్షులు జూపల్లి మహేష్, మునగాల గోపి చారి కుక్క దువ్వ ఉపేందర్ ముదిరాజ్ ఏశ బోయిన ఐలయ్య యాదవ్ మరియు శివాజీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.






# డిసిసిబి చైర్మన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని డిసిసిబి చైర్మన్ గుంగిడి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ యువనాయకుడు గట్టు తేజశ్రీ నిఖిల్ ఆధ్వర్యంలో 100మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు, సీనియర్ నాయకులు డిసిసిబి చైర్మన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లోకుల నర్సింహులు ముదిరాజు సంఘం అధ్యక్షుడు అతనితో పాటు 20 కుటుంబాలుచ దొంతుల సతీష్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అతనితో పాటు 30మంది యువకులు, సందెల రమేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శితో 30 మంది యువకులు, మంతపురి నరేష్‌తో పది కుటుంబాలు, సీత మహేష్ యూత్ ప్రెసిడెంట్‌తో 20 కుటుంబాలు, బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పున్నపురెడ్డి నరేందర్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పనగట్ల రాజనర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్లు భూసాని వెంకటేష్, మోతీరామ్, పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రమౌళి, ఉప సర్పంచ్ సీత రాజు యాదవ్, మాజీ సర్పంచ్‌లు సీత నారాయణ, కోడూరి ఆంజనేయులు, పనగట్ల లక్ష్మణ్, మహాదేవుని బాల్ లింగం, సల్ల బాల నరసింహ, గడ్డమీది గణేష్, నూతన కంటి ఆంజనేయులు, కోడూరి ఆంజనేయులు, పనగట్ల లక్ష్మణ్, మహాదేవుని భాను ప్రకాష్, సిద్దంకి మహేష్, గంధం నాగరాజు, గులాని వెంకటేష్, జూకంటి శ్రీకాంత్, ఎరుకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దగూడెం నుండి ఫిలాయిపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామం నుండి పిల్లైపెల్లికి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు పనులను పరిశీలించి వారు మాట్లాడుతూ..గతంలో కూడా రోడ్డు బాగాలేక అనేకమంది



వాహనదారులు గాయాలైన సందర్భంలో ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా పెద్దగూడెం నుండి ఇలా పెల్లి వరకు అక్కడక్కడ సిసిరోడ్డు నిర్మాణం చేపట్టారని పూర్తిగా నిర్మాణం చేపట్టలేదనిగత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు గుంతల మాయమై వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు అని వారు అన్నారు. పెద్దగూడెం నుండి ఫిలాయపల్లి వరకు రోడ్డు బాగాలేక కిందపడి గాయాల పాలు అవుతున్నారని అదేవిధంగా వర్షాలు పడిన సందర్భంలో రోడ్డంతా జలమయమై చెరువులను తలపిస్తాయని అలాంటి సందర్భంలో ప్రయాణికులు చాలామంది గాయాలపాలయ్యారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి నవీన్ రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

# ఎస్‌ఓటి వారి ఆగడాలను అరికట్టాలి

**భువనగిరి ప్రభాతవార్త:**

వైన్స్ షాపుల పై ఎస్ఓటి పోలీసులు జరుపుతున్న ఆగడాలను అరికట్టాలని వైన్స్‌షాపుల యజమానుల సంఘం నాయకులు దిడ్డి కాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. వైన్స్‌షాప్‌లలో రోజువారీగా అమ్మిన నగదు డబ్బును ఎస్ఓటి పోలీసులు ఆ కారణంగా దాడులు జరిపి సీజ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌గా స్పందించి భద్రతతో పాటు స్కూటీ దాడుల నుండి తమను కాపాడాలని కోరారు.

## శ్రీఅన్నపూర్ణాదేవిగా విజయదుర్గ



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీఅన్న పూర్ణాదేవిగా అలంకరించారు. ఆలయ పూజారులు ములుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రగండి శ్రీనివాస్‌శర్మ, ములుగు రామకృష్ణచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీఅన్నపూర్ణ అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజ కార్య క్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, నాగండ్ల శ్రీధర్, కొణతం చినవెంకటరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, కె.సూరిబాబు, కొణతం రాంరెడ్డి, చిత్తలూరి పెదసైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఆరె కృష్ణారెడ్డి, నక్క రమాదేవి, కుంకు శ్రీనివాసరావు, విరమళ్ల సత్యనారాయణ, పోలిశెట్టి వినయ్, గుండా రామ్మూర్తి, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్‌లో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిననూచనలు, సలహాలు అందించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆధునిక మానవుని జీవనశైలిలో వస్తున్న విపరీత ధోరణులు, ఒత్తిళ్ళు, తీసుకునే ఆహారంపై నియంత్రణ లేకపోవడం వలన ప్రపంచవ్యాప్తంగా వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవుతున్నారని ఇది ఆందోళన కలిగించే అంశమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డి స్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణ, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పొరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాసరావు, సభ్యులు వి.శ్రీనివాసరావు, ఉప్పల లక్ష్మారెడ్డి, గుండా సత్యనారాయణ, వైద్య సహాయకులు ఇంజమూరి శ్రీకాంత్, వనపట్ల శ్యాం, శ్రీను, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒగ్గు రమేష్, సంజీవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిలకరాజు శ్రీను, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి పెంచికల్‌దిన్న మాజీ సర్పంచ్ సుంకరి రాజీనామా



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, పెంచికల్‌దిన్న మాజీ సర్పంచ్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీ అధ్య క్షుడు బడుగుల లింగ య్య యాదవ్‌కు పంపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సైదిరెడ్డి పోటీ చేయాలని ఆలోచించిన క్రమంలో కలిసి చదువుకున్న పాత మిత్రుడిగా అడిగిన తన మాటను గౌరవించి కమ్యూనిస్ట్ పార్టీ ఉద్దండుడు, మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ మనవడిగా, కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడిగా, మాజీ సర్పంచ్‌గా సేవలందించి మి త్రుడు అడిగిన మాటకోసం అహర్నిశలు కష్టపడి గెలిపించేందుకు సహకారం అందిస్తే అన్ని రకాలుగా మోసం చేశారని, అలాంటి నాయకుడికి మనసు చంపుకొని మళ్లీ సేవలందించడం ఇష్టం లేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల పట్ల మక్కువతో ఉన్నత చదువులు చదివి అరిబండి సూ ఫ్రూర్తితో సేవా కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా ప్రతినిధిగా ఉన్నత పదవుల్లో ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో రాజకీయాలకు వచ్చి తనకు సరైన గుర్తింపు, గౌరవం ఇచ్చే రాజకీయ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు త్వరలో నిర్ణయం తీసుకొని ప్రకటించనున్నట్లు తెలిపారు.

## అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



మఠంపల్లి అక్టోబర్ 17 (ప్రభాతవార్త

మండలకేంద్రంలోని దుర్గానగర్‌లో వేంచేసియున్న శ్రీకనకదుర్గ అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి శోడపచారపూజ, పంచామృతాలతో అభిషేకాలు, శ్రీసూక్తయుక్త పూజ విధానంతో అమ్మవారికి సుహాసినిలచే కుంకుమపూజ, నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థప్రసాద వినియోగాలు తదితర కార్యక్రమాలను అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి, శరచ్చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమివ్వడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని తరించారు. కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పెద్ద సంఖ్యలో

## ఇంటింటి ప్రచారం ప్రారంభించిన బిఆరెస్ అభ్యర్థి చిరుమర్తి

రామన్నపేట, అక్టోబరు17 (ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గ బిఆరెస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. కే.సీ.ఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో తాను చేసిన అభివృద్ధి పనులను చెప్తూ మళ్లీ తనకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు ఎంతగానో చేరువయ్యిందని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే మ్యానిఫెస్టో



రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, బీఆరెస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్కా మాధవరెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పోతరాజు సాయి, జాడ సంతోష్, గుత్త నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, బందెల యాదయ్య, కోళ్ళ స్వామి, మెట్టు మహేందర్‌రెడ్డి, చెరుకు సోమయ్య, అప్పం లక్ష్మీనర్సు, వేమవరం సుధీర్‌బాబు, గొరిగె నర్సింహ, దోమల సతీష్, ఎం.డి ఆమేర్, పొడిచేటి కిషన్, బందెల రాములు, కడారి స్వామి, అంతటి రమేష్, బొడ్డు అల్లయ్య, అవిశం రాధిక, బడుగు రఘు, ఉం.డి అస్లాం, ఎం.డి సాజర్, కోళ్ళ కిషన్, జంగిలి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 17 (ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## -ముగ్గురి అరెస్ట్, 47 లీటర్ల సారా స్వాధీనం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సూర్యాపేట డిటిఎఫ్ మరియు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలుచోట్ల దాడులు నిర్వహించి 3 కేసులునమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. మఠంపల్లి మండలం చౌటపల్లికి సారా తరలిస్తున్న భూక్యా గోవిందును అరెస్ట్‌ను అరెస్ట్ చేసి ఒక టివిఎస్ ఎక్సెల్ బైక్, 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకోగా అలాగే కొత్తతండా భూక్య సేవా మఠంపల్లికి సారా తరలిస్తుండగా అతన్ని అరెస్ట్ చేసి 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి టివిఎస్ ఎక్సెల్ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మఠంపల్లి మండలంలోని అవిరేణికుంటతండా నుండి పెదవీడుకు సారా తరలిస్తున్న బాణోతు కొండాను అరెస్ట్ చేసి అతనినుంచి 15 లీటర్ల సారా, హీరో బైకును స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, దివ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ శివకృష్ణ, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, సిబ్బంది ధనుంజయ్, నరేష్, ప్రవీణ్, నాగయ్య, నాగమణి, రఫీ, నాగరాజులు పాల్గొన్నారు.

# ఎంపి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మంగళవారం నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది నేరేడుచర్ల పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఆవుల కోటేశ్వరరావు, అజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలు పథకాలకు గతంలో ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి శాసనసభ్యులుగా, మంత్రిగా చేసినఅభివృద్ధికి ఆకర్షితులై చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సదీప్‌రెడ్డి, మండల వర్కింగ్ అధ్యక్షులు కట్ట రామారావు, సోమవారం గ్రామ అధ్యక్షులు ప్రవీణ్, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగు నాగయ్య, నాయకులు



పాండునాయక్, కొణిజేటి జ్యోతిబాబు, మచ్చ శ్రీనివాస్, ఇనపాల పిచ్చిరెడ్డి, సైదానాయక్, పారేపల్లి సత్యనారాయణ, బాదె నాగరాజు, భాస్కర్‌రావు, వెంకటేశ్వర్లు, అజయ్, సత్తార్, ఫకీర్ అహ్మద్, రవి, సతీష్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమల ఖాతాల్లో నగదు బదిలీ చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా జిల్లాలో గొర్రెలు రాని 13000 మంది లబ్ధిదారుల ఖాతాలో నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకం దారుల మండల సదస్సు కసరబోయిన చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మద్దెపురం రాజు మాట్లాడుతూ..లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయని పక్షంలో గ్రామాల్లో ఓట్ల కోసం వచ్చే టిఆర్ఎస్ నాయకులను నిలదీస్తామని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కసరబోయిన చంద్రయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షులు గుండా భాస్కర్, పసుల సత్యనారాయణ, గుండా బిక్షపతి, జిట్ట కిషన్, రాములు, ఒగ్గు బిక్షపతి, పిడుగు బాబు, కసరమైన గోపాల్, మామిండ్ల ఐలయ్య, ఆకుల బాలయ్య,చ సోమల మహేందర్, కసరబోయిన కృష్ణయ్య, కడెం శ్రీను, మజ్జిగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డ్రైవర్, కండక్టర్లను సన్మానించిన డిఎం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో 30 సంవత్సరాల నుండి ఒక్క యాక్సిడెంట్ కూడా చేయని ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన పెండెం బాల నరసింహ, ఎస్‌డి.రషీద, ఇస్తారిలను మంగళవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. ఇదే స్ఫూర్తితో డిపో డ్రైవర్‌లు, కండక్టర్‌లు శ్రమ అనుకోకుండా మనసుతో పనిచేసి యాదగిరిగుట్ట డిపో అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రగతి చక్రం సెప్టెంబర్ 2023 నెలలో అవార్డు పొందిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, అత్యధిక ఆదాయం తీసుకొని వచ్చిన ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకాలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి చక్రం అవార్డు గ్రహీతలైన డ్రైవర్‌లు ఎం.బాలయ్య, బీ.లక్ష్మయ్య, ఎం.నరసింహ, ఎం.ఎన్.రెడ్డి, కే.యాదయ్య, కండక్టర్‌లు సీహెచ్.ప్రేమ్ రాజు, ఎస్.వాసుదేవ్, సీహెచ్.సైదయ్య, జి.తిరుమలయ్య, వీ.నారాయణలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ఎం.హుస్సేన్, టి.తోలియ నాయక్, వై.ముత్యాలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజాపేటలో మహిళల శతకోటి హరే రామ నామ జప యజ్ఞం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమాన్ని మహిళలు చేపట్టారు. మార్కుక్ శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వరనంయలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం శ్రీ స్వామివారికి మంగళహారతి నారికేల సమర్పణ చేశారు.

## ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహిళలు బతుకమ్మ పండుగను మంగళవారం ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. నాలుగవరోజు ఏకరూప దస్తులు ధరించి బతుకమ్మలను శ్రీ రామకృష్ణ సాయి మందిరం ముందు ఏర్పాటు చేసి పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ పండుగ జరుపుకున్నారు. చిన్నారుల కోలాటం, పెద్దల సాంప్రదాయ రీతిలో పాటలు పాడుతూ పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ కుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేసి పాటలు పాడుతూ ఇంటికి చేరుకున్నారు. ప్రసాద వితరణ చేశారు.

## తుర్కపల్లి మండలంలోని ఓబీసి గ్రామ శాఖల ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ ఓ బీసీ అధ్యక్షునిగా నారా నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్, కొడపాక మహేష్, దత్తాయ పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుంటి రాజు, ఉపాధ్యక్షునిగా భువనగిరి మనోజ్, ప్రధాన కార్యదర్శిగా గుండ శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధ్యానబోయిన శివ కార్తిక్‌ను నియమించారు. తుర్కపల్లి మండల ఓబీసీ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కమిటీలు వేశారు. ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరుప్పల ఐలయ్య, జిల్లా ఓబిసి కార్యదర్శి పవన్ రాజ్, మండల ఓబిసి ఉపాధ్యక్షులు ఐలేష్ యాదవ్, దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్, పెద్దలు దత్తాయపల్లి, వెంకటాపూర్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మీ వాడిగా వస్తున్నా ఆశీర్వదించండి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ అసెంబ్లీకి బిసి బడుగు బలహీనవర్గాల మద్దతుతో మీ వాడిగా వస్తున్నా ఆశీర్వదించండి అంటూ ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేయనున్న పిల్లుట్ల రఘు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని లక్ష్మినరసింహ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల బడుగు వర్గాలకు చేయూతనందించిన తనను గెలిపిస్తే నియోజకవర్గంల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. హుజూర్‌నగర్‌లో 30 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్న నాయకుల కన్నా ఎక్కువ అభివృద్ధి చేస్తానన్నారు. త్వరలో గడప గడపకు వెళ్లి ప్రజలందరినీ కలిసి తన సింహం గుర్తుకు ఓటు వేయాలని కోరతానన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న, శివారెడ్డి, ఆవులపాటి శ్రీను, నెమ్మోజు సాయి, పిల్లుట్ల సురేష్, నక్క నరేష్, పలువురు ఓజో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శివాలయం బజార్‌కు చెందిన మనీషా (28), ఇద్దరు పిల్లలతో కనిపించకుండా ఎక్కడికో పోయిందని భర్త గుంజ నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ 2 ఎండి.జహంగీర్ మంగళవారం తెలిపారు. పట్టణానికి చెందిన మనీషా 11 సంవత్సరాల క్రితం నాగరాజును ప్రేమించి వివాహం చేసుకోగా వారికి కుమారుడు రాహుల్, కుమార్తె ఊర్మిళ ఉన్నారు. ఈనెల 16న తాను సుతారి పనికి వెళ్లగా కోదాడలోని కొమరబండలో తన అక్క ఇంటికి వెళ్లి వస్తానని ఫోన్ చేసి వెళ్లిన తన భార్య, ఇద్దరు పిల్లలు ఇంతవరకు రాలేదని భర్త నాగరాజు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారంలో దుర్గామాత

రాజాపేట ప్రభాతవార్త:

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రాజాపేటలో దుర్గా అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహ దాత దాచేపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతులు అందించగా ప్రెస్ ఫోటోగ్రాఫర్, రాజాపేట మండల ఫోగోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు బిర్రు శ్రీనివాస్ భాగ్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి అలంకరణ విశిష్టతను పూజారి మేదరిమఠం ప్రవీణ్ వివరించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధికంగా పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. చిన్నారులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది.



# డిండి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలి

### .... వేణుకుమార్ డిమాండ్



మర్రిగూడ,17అక్టోబర్,ప్రభాతవార్త:

ఫ్లోరైడ్ నివారణకు చేపట్టిన డిండి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ విద్యార్థి,నిరుద్యోగ , యువజన జెఏసి చైర్మన్ అవ్వారు వేణుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మర్రిగూడ మండలంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శివన్న గూడెం, కిష్టరాంపల్లి, సంగరాజుపల్లి , చింతపల్లి,గొట్టిముక్కల రిజర్వాయర్‌నులు తక్షణమే పూర్తి చేసి త్రాగు,సాగు నీటిని అందించాలని అన్నారు. తెలంగాణ ఉధ్యమం జలవనరులపై వివక్షపై జరిగిందని, 9ఏళ్లపాలనలో ఎక్కడినుండి నీళ్లు ఇవ్వాలో ప్రభుత్వం నిర్ణయించలేదని అన్నారు. .పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలప్రాజెక్టు1టిఎంసికి కుదించారని, చెరువులు, కుంటుల, కాలువలు పూర్తి అయ్యాయని చెబుతూ ఓట్లు దండుకోవాలని ప్రయత్నిస్తున్నా రన్నారు. కొత్త డిస్ట్రిబ్యూట్‌లను ఏర్పాటు చేసి నీటిని విడుదల చేయాలని అన్నారు.ఎన్నో కష్టాలకు ఓర్చి త్యాగాలు, ఉధ్యమాలతో సాధించుకున్న తెలంగాణ ప్రయోజనం వృధా అవుతుందని ఆవేధన చెందారు.వెంటనే రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జలవివాద సమస్య పరిష్కరించాలని ,లేని ఎడల రైతులు, ప్రజా సంఘాలు, వివిద పార్టీలతో కలిసి ఉధ్యమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ కురుమ, సత్యం యాదవ్, లఖాన్ నాయక్; రాజేష్,అనిల్,అంజయ్య, యాదగిరి, రామ స్వామి, వెంకటేష్, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌పార్టీకి గుణపాఠం చెప్పాలి

### .... కావలి ఆంజనేయులు



చండూరు,17అక్టోబర్,ప్రభాతవార్త:

తెలంగాణలో 60లక్షల జనాభా కలిగిఉన్న ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని బిఆర్ఎస్‌కు ఓటు వేయవద్దని ముదిరాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కావలి ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన ముదిరాజ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.ముదిరాజ్‌లను కించపరిచిన కెసిఆర్‌కు గుణపాఠం చేప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.ఎమ్మెల్సీ బండ ప్రకాష్ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌లకు నాలుగు ఎమ్మెల్యే టికెట్‌లు ఇస్తున్నట్లు ,అందులో మునుగోడు నియోజకవర్గంనుండి నారబోయిన రవి ఉన్నాడని చెప్పడం జరిగిందన్నారు. కానీ మూడు శాతం ఉన్న వెలమ కులస్తులకు 11ఎమ్మెల్యే టికెట్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌లంతా కలిసి బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి ,కెసిఆర్‌కు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో కోటయ్యగూడెం మాజి సర్పంచ్ మేకల యాదయ్య, కస్తాల మాజి సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు,చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపురం గ్రామం నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు 100మంది బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

యాదగిరిగుట్ట, అక్టోబర్17 ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన 100 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే నివాసం గొంగిడి నిలయంలో చేరారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్శితులై మేము సైతం బంగారు తెలంగాణ బాటలో కేసిఆర్ వెంట వుంటామని ముందుకు వచ్చిన యువకులకు అభినందనలు తెలియజేస్తూ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మల్లాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కర్రె బీరుమల్లయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, యువజన విభాగం అధ్యక్షుడు ఉచ్చంతల రమేష్, ఉపాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత వద్ద భక్తులకు అన్నదానం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద భక్తులకు ఇదే గ్రామానికి చెందిన చింతలపల్లి మునీందర్ రెడ్డి పద్మ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రుత్స వాల్లో భాగంగా దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విజయమే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుగా వెళ్లాలని పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అడ్డగూడురు, గోవిందపురం, మనాయికుంట, ధర్మారం, లక్ష్మి దేవి కాలువ గ్రామాల్లో ఈ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓట్లను సమకూర్చేందుకు కార్యకర్తలందరూ కష్టపడి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటీసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్, ఆ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీసులు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలోని గ్రామాల్లో ఏరా ్పటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్, కమాన్‌పూర్ ఎస్సై బేతి రాములు రెవెన్యూ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ నిర్వాహణత పాటు వసతుల కల్పనలకు సంబంధించిన పరిస్థితులను పర్యవేక్షించారు.




# కుమ్మరసంఘం రాష్ట్ర కార్యదర్శిగా లింగస్వామి

మర్రిగూడ,17అక్టోబర్,ప్రభాతవార్త:



కుమ్మరుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన ఏరుకొండ లింగస్వామి ఎన్నికయ్యారు. జనగామ జిల్లాలో మంగళవారం నిర్వహించిన కుమ్మరుల సంఘం రాష్ట్ర కమిటి సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ ఈ మేరకు ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి విలేకరులతో మాట్లాడుతూ కుమ్మరుల సమస్యలను పరిష్కరిస్తూ ఐకమత్యానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు.సంఘం ఇచ్చిన పిలుపు మేరకు పనిచేస్తూ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌కు లింగస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

### భక్తి శ్రద్దలతో చండీ హోమం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో, కనకదుర్గా కాలనీ లో అమ్మవారి మండపాలను ఏర్పాటు చేసి కొలువుదీరిన అమ్మవారిని ప్రతీ రోజు వివిధ అవతారాలలో అలంకరించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కనకదుర్గా కాలనీలో చండహోమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అర్చకుల ఆధ్వర్యంలో భక్తులు నిష్టగా అమ్మవారినామాన్ని స్థుతించి పూజించారు.అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ,దాతలు దోసపాటి ప్రసాద్ సోదరుల సహకారంతో అన్నప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు, భవానీ మాలాధరులు, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా లల్లు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా కమాన్‌పూర్ మండలానికి చెందిన యూసుఫ్ లల్లు నియమిస్తూ నియోజకవర్గం యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయన కు నియామాక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా లల్లు మాట్లాడుతూ తనను నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా నియమించినందుకు జిల్లా యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు జెమిని గౌడ్, నియోజకవర్గం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, సహాకరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్





**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 17:** రానున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా అనుముల ప్రభుత్వ ఐటీఐ భవనంలో ఏర్పాటు చేయనున్న ప్రతిపాదిత డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను జిల్లా ఎన్నకాలధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. సెంటర్‌లో గదులు పరిశీలించి ఈవీఎం భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. అదే విధంగా వాహనాల పార్కింగ్‌ల ఏర్పాటుపై చుట్టూ తిరిగి పరిశీలించి బారికేడ్ల ఏర్పాటు విషమై అధికారులకు సూచనలు చేశారు. ఈవీఎం స్ట్రాంగ్ రూర్, అదనపు ఈవీఎంలతో సహా భద్రపర్చడానికి సరైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇవీఎం కమీషనింగ్‌కి అనువైన హాల్ చూడాలని, భోజనాల కౌంటర్‌లు, టాయిలెట్ సదుపాయాలు తదితర ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, తహసీల్దార్ జయశ్రీ, మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి తదితర అధికారులు ఉన్నారు. డీటీసీపీ లేఅవుట్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ః అనుముల శివారులోఏర్పాటు చేయనున్న డీటీసీపీ లేఅవుట్‌లను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మంగళవారం పరిశీలించారు. అనుముల శివారులో డీటీసీపీ అనుమతి కొరకు ధరఖాస్తు చేసుకునన శాయం మంగమ్మ 2 ఎకరాల 5 గుంటలలో, మోహనాచారి 26 గుంటలలో ఏర్పాటు కానున్న లే అవుట్‌లో రోడ్లు, ఓపెన్ స్పేస్ నిబంధనలు పాటించాలని నిబంధనల మేరకు అనుమతి కొరకు నివేదించాలని మున్సిపాలిటీ కమీషనర్‌కు అదేశించారు. అయన వెంట మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి తదితరులు ఉన్నారు.



## సాగర్ ఎడమకాల్వ మేజర్లకు నీళ్లు బందు

### – తూములను మూసివేసిన ఎన్ఎస్‌పి అధికారులు

**గరిడేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఆయట్టులో సాగర్ ఎడుమ కాల్వ పరిధిలో ఉన్న అన్ని మేజర్లకు సాగునీటి విడుదలను నిలిపివేశారు. ఎడుమ ప్రధాన కాల్వ వద్ద ఉన్న మేజర్ల తూములను ఎన్ఎస్ పి అధికారులు మంగళవారం మూసివేశారు. ప్రస్తుతం సాగర్ ఎడుమ ప్రధాన కాల్వ ద్వారా ఖమ్మం జిల్లాకు సాగునీరు సరఫరా జరుగుతంది. బుదవారం సాగర్ ఎడుమ కాల్వ హెడ్ రెగ్యులేటర్ కూడా మూసివేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాగర్ ఎడుమ కాల్వకు నీటిని నిలిపివేస్తున్నట్లు తెలిసింది. మంగళవారం రోజు వార్త దినపత్రికలో సాగర్ నీరు నిలుపుదల అనే శీర్షికన ప్రచురితమైన విషయం విదితమే. వార్తలో ప్రచురితమైన కథనం ప్రకారం అధికారులు సాగర్ నీటిని అన్ని మేజర్లకు నిలిపివేశారు. నీటి నిలుపుదలతో రైతాంగం కొంత మేరకు ఆందోళన చెందుతుంది. మరో వారం రోజులు నీటి సరఫరా జరిగితే చివరిభూములకు సైతం సాగునీరు అందేదని దీంతో వేసిన అన్ని పొలాలు గట్టెక్కేవని తెలిపారు. ఇంకో నాలుగురోజుల పాటు సాగర్ నీరు వస్తుందని ఆశపడిన రైతులు సాగర్ నీరు బందు కావటంతో మళ్లి ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టారు. దాదాపు అధికశాతం పొలాలు ప్రాణం పోసుకున్నాయని, నీటి విడుదల కంటె ముందు సరిగ్గా నీరందని పొలాలు మాత్రం పూర్తిగా ఎండిపోయాయని పలువురు రైతులు తెలిపారు. మరో పది రోజులయి తే ఎగువ భూములలో వేసిన వరిపంటలు కోతకు వస్తాయని,చివరి భూములపరిస్థితి మళ్లి ఆందోళనకరంగా మారిందన్నారు. కరెంటు ఇబ్బంది లేకుండావస్తే మోటర్ల, బోర్ల సహాయంతో పొలాలకు నీరం దించుకుంటే కొంతమేరకైనా పొలాలు బయటపడుతాయని రైతులు తెలిపారు.

## ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి



### ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

### –కలెక్టర్ హనుమంతు కొండిబా

**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా సెక్టార్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారుల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, సెక్టార్ అధికారుల విధి విధానాల హ్యాండ్ బుక్స్‌లోని నియమాలను, మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వల్నరబుల్ మ్యాపింగ్ చేయాలని, ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్న చోట తరచూ సందర్శించాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై నిఘా పెట్టడం చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవగాహన కలిగించేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు. పోలింగ్ సజావుగా జరగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్స్ తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ కాస్టింగ్ కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని, వసతులు కల్పించిన అనంతరం పూర్తి వసతులు ఉన్నాయని, ధృవీకరణ నివేదిక సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఓటరు టర్న్ అవుట్ మీద శ్రద్ధ పెట్టాలని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజు చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు తేవలిసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్ లోపల, పోలింగ్ స్టేషన్ బయట చేపట్ట వలసిన నిబంధనలు, పోలింగ్ రోజున పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేయు విధానం, పోలింగ్ ఎజెంట్లు ఉండేలా చూడడం, తదితర అంశాల పట్ల అవగాహనతో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేదర్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్, జిల్లా ఎన్నికల అధికారి జగన్, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.



## చెక్‌పోస్టును పరిశీలించిన ఎస్పి



ప్రభాతవార్త – సూర్యాపేట : తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూర్యాపేట – యాదాద్రి అంతరజిల్లాల సరిహద్దు చెక్‌పోస్టును మంగళవారం జిల్లా ఎస్పి రాహుల్‌హెగ్డే పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనికీ చేయాలని స్వాధీన పరుచుకున్న వివరాలను రికార్డు చేయాలన్నారు. పోలీస్ తనికీలలో ప్రయాణికులకు, ప్రజలకు అసౌక ర్యం కలుగకుండ తనికీలు చేపట్టాలన్నారు.ఫ్లయింగ్ స్కాడ్ స్టాటికల్ టీం సిబ్బందితో ఇతర అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. అక్రమ రవాణా జరగ కుండ నియంత్రించాలని ఆదేశించారు. పౌరులు ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా రక్షణ కల్పించాలన్నారు. అదేవిధంగా తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌ను ఎస్పి తనికీ చేశారు. పోలీసు బందోబస్తులో భాగంగా ఆయన స్టేషన్ తనికీచేసి నమోదవుతున్న కేసులను సమీక్షించారు. నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వత్తిడిలేకుండ పనిచేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో సంస్థాగతంగా ముందస్తు సమాచారం సేకరించాలని గట్టి నిఘా ఉంచాలన్నారు.ఎస్పి వెంట డిఎస్పిలు నాగభూషణం, రవి,స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్,సిఐలు శివశంకర్, మురారి, ఎస్ఐలు ప్రవీణ్, సైదులు, ప్రసాద్, అంజిరెడ్డి, రవీందర్ తదితరలు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా
తిరుమలగిరి, తిరుమలగిరి రూరల్,
నాగారం, శాలిగౌరారం
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం వార్త ఆర్ఎమ్
ఉమ్మడి నల్గొండ జిల్లా
సెల్ : 8008003364